PRGI RNI : TGTEL/25/A5065

vaartha sandhya

వార్త సంధ్య

తెలుగు దిన పత్రిక

నిజం నిర్భయంగా మీ ముందుకు

vaarthasadhya@gmail.com

epaper.vaarthasadhya.com

విలేకరులు కావలెను!

మా వార్త సంధ్య పత్రిక మరియు CM NEWS TV టీవీ కోసం
తెలంగాణ & ఆంధ్రప్రదేశ్
హైదరాబాద్ & అమరావతి
మరియు జిల్లాల వ్యాప్తంగా కావలెను.

CM NEWS For The People

విద్య, వైద్య, ఆరోగ్య, సామాజిక,
రాజకీయ మరియు ప్రజా సమస్యలపై
పరిశోధనాత్మక వార్తల సేకరణ కొరకు
జిల్లా స్థాయి విలేకరులు కావలెను.

ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి

7396122101 vaarthasadhya@gmail.com

9951751662 epaper.vaarthasadhya.com

13-22/42, Plot No.283, VV Nagar Colony, Gaddiannaram, Ranga Reddy Dist. - Hyderabad, Telangana 500060

Published From : Rangareddy VOLUME : 01 Issue : 270 Monday, 21-09-2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

Hyderabad, Mahbubnagar, Medak, Nalgonda, Nizamabad, Adilabad, Karimnagar, Warangal, Khammam, Bhadradri Kothagudem , Mahabubabad, Medchal--Malkajgiri, Yadadri Bhuvanagiri, Suryapet, Siddipet



ప్రజల ప్రాణాలతో చెలగాటమేనా...?

- ఒకే ప్రాంగణంలో ఫుడ్ ప్రాసెసింగ్.. వాటర్ ప్లాంట్.. కెమికల్ ఫ్యాక్టరీ!
- మూడు రకాల కార్యకలాపాలు.. పర్యవేక్షణ మాత్రం ఎక్కడ..?
- అధికారులకు తెలియకుండానే నడుస్తున్నాయా.. తెలిసి కూడా పట్టించుకోవడం లేదా..?
- చివరికి ప్రజా భద్రత ప్రభుత్వానికి పట్టదా..?

వార్త సంధ్య -- ప్రత్యేక పరిశోధనాత్మక కథనం

రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్: ప్రజల ఆరోగ్యం, ఆహార భద్రత, తాగునీటి నాణ్యత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన ప్రభుత్వ వ్యవస్థలో పర్యవేక్షణ లోపిస్తే దాని ప్రభావం నేరుగా ప్రజలపై పడే ప్రమాదం ఉంటుంది. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తుర్రూర్ గ్రామ పరిధిలోని ఖాతీజవఎ చీశీ.357లో ఒకే ప్రాంగణంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, వాటర్ ప్లాంట్, కెమికల్/వ్యవసాయ ఇన్‌పుట్ కార్యకలాపాలు కొనసాగుతున్నట్లు కనిపిస్తున్న నేపథ్యంలో.. ఇంతటి భిన్న స్వభావం కలిగిన మూడు కార్యకలాపాలు ఒకే ప్రాంగణంలో ఎలా కొనసాగుతున్నాయి, వాటికి అవసరమైన అనుమతులు ఉన్నాయా, సంబంధిత శాఖలు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాయా అన్న ప్రశ్నలు ఇప్పుడు తీవ్రంగా చర్చనీయాంశంగా మారాయి.

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్.. అధికారులకు తెలియదా?

ఒకే ప్రాంగణంలో ఫుడ్ ప్రాసెసింగ్‌కు సంబంధించిన కార్యకలాపాలు కొనసాగుతున్నట్లు కనిపిస్తున్న నేపథ్యంలో ఆహార భద్రతకు సంబంధించిన నిబంధనలు ఎంతవరకు అమలవుతున్నాయన్నది ప్రధాన ప్రశ్నగా మారింది. ఆహార పదార్థాల తయారీ, ప్రాసెసింగ్ లేదా ప్యాకింగ్ జరుగుతున్నట్లయితే సంబంధిత ఫుడ్ సేఫ్టీ అనుమతులు, లైసెన్సులు, పరిశుభ్రత ప్రమాణాలు, ముడి పదార్థాల నిల్వ, తయారీ ప్రాంతం పరిస్థితులు, ఉపయోగిస్తున్న నీటి నాణ్యత, తయారైన ఆహార పదార్థాల నిల్వ తదితర అంశాలను సంబంధిత అధికారులు పరిశీలించాల్సి ఉంటుంది. మరి ఈ యూనిట్‌పై ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎప్పుడైనా క్షేత్రస్థాయి తనిఖీ నిర్వహించారా, నిర్వహించి ఉంటే అక్కడి పరిస్థితులను రికార్డు చేశారా, నీటి నమూనాలు లేదా ఆహార నమూనాలు సేకరించి పరీక్షించారా, నిబంధనలకు అనుగుణంగా లైసెన్సులు ఉన్నాయా అన్నది ఇప్పుడు అధికారికంగా వెల్లడించాల్సిన అవసరం ఉంది. ఇంతటి కార్యకలాపాలు కొనసాగుతున్నా సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారులకు తెలియకపోతే వారి పర్యవేక్షణ వ్యవస్థపై ప్రశ్నలు తలెత్తడం సహజమేనని స్థానికులు అంటున్నారు.

వాటర్ ప్లాంట్.. నీటి భద్రతకు హామీ ఎవరిది?

ఇదే ప్రాంగణంలో వాటర్ ప్లాంట్ కార్యకలాపాలు కొనసాగుతున్నట్లు కనిపించడం మరింత ఆందోళన కలిగించే అంశంగా మారింది. ప్రజల వినియోగానికి వెళ్లే నీటికి సంబంధించి నాణ్యత, పరిశుభ్రత, శుద్ధి ప్రక్రియ, నిల్వ, ప్యాకింగ్ వంటి అంశాల్లో ఏమాత్రం నిర్లక్ష్యం జరిగినా దాని ప్రభావం వినియోగదారుల ఆరోగ్యంపై పడే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో వాటర్ ప్లాంట్‌కు అవసరమైన అనుమతులు ఉన్నాయా, ప్లాంట్‌లోకి వచ్చే నీటి మూలం ఏమిటి, శుద్ధి అనంతరం నీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షిస్తున్నారా, సంబంధిత అధికారులు నీటి నమూనాలను సేకరించి పరీక్షించారా, పరీక్షలు జరిగితే ఫలితాలు ఏమిటి అన్నది స్పష్టమవ్వాల్సి ఉంది. ముఖ్యంగా అదే ప్రాంగణంలో కెమికల్ కార్యకలాపాలు కూడా కొనసాగుతున్నట్లు కనిపిస్తున్న పరిస్థితిలో నీటి ప్లాంట్‌కు సంబంధించి భద్రతా ప్రమాణాలను అధికారులు ప్రత్యేకంగా పరిశీలించారా లేదా అన్నది అత్యంత కీలకమైన అంశంగా మారింది. ప్రజలు తాగే నీటి భద్రతకు సంబంధించిన వ్యవహారం కావడంతో అధికారులు దీనిపై మౌనం వహించకుండా వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది.

కెమికల్ ఫ్యాక్టరీ.. వ్యవసాయ శాఖ పర్యవేక్షణ ఎక్కడ?

ఇక ఇదే ప్రాంగణంలో కెమికల్ లేదా వ్యవసాయ ఇన్‌పుట్‌లకు సంబంధించిన కార్యకలాపాలు కొనసాగుతున్నట్లు కనిపిస్తున్న నేపథ్యంలో వ్యవసాయ శాఖతో పాటు సంబంధిత అధికారులు చేపట్టిన పర్యవేక్షణపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కేవీర్ అగ్రి సైన్సస్ పేరుతో ఉన్న బోర్డు, అక్కడ కనిపిస్తున్న కార్యకలాపాల నేపథ్యంలో సంబంధిత అగ్రికల్చర్ అధికారులు, ఏడీఏ స్థాయి అధికారులు ఈ యూనిట్‌ను ఎప్పుడైనా పరిశీలించారా, ఏ ఉత్పత్తులు తయారు చేస్తున్నారు, ఏ ముడి పదార్థాలు ఉపయోగిస్తున్నారు, వాటిని ఎలా నిల్వ చేస్తున్నారు, యూనిట్‌కు ఏ అనుమతులు ఉన్నాయి, అనుమతులు మంజూరు చేసే ముందు స్థల పరిశీలన జరిగిందా అన్నది అధికారిక రికార్డుల ద్వారా తేలాల్సి ఉంది. అదే విధంగా సంబంధిత హెచ్-ఫాస్ అధికారులు తమ పరిధిలో తనిఖీలు నిర్వహించారా, ఉత్పత్తుల నాణ్యత, నిల్వ, భద్రతా ప్రమాణాలను పరిశీలించారా అన్నది కూడా స్పష్టం కావాలి. కెమికల్ సంబంధిత కార్యకలాపాలు జరిగే ప్రాంగణంలోనే ఫుడ్ ప్రాసెసింగ్, వాటర్ ప్లాంట్ కూడా ఉన్నందున మూడు కార్యకలాపాల మధ్య భద్రతా ప్రమాణాలు, వేర్వేరు నిల్వ ప్రాంతాలు, వ్యర్థాల నిర్వహణ, కలుషిత ప్రమాదాల నివారణ వంటి అంశాలపై సంబంధిత అధికారులు సమగ్రంగా పరిశీలన చేశారా అన్నది ఇప్పుడు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది.

ఒకే ప్రాంగణం.. మూడు కార్యకలాపాలు.. అధికారుల పర్యవేక్షణ ఏది?

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, వాటర్ ప్లాంట్, కెమికల్/అగ్రి ఇన్‌పుట్ యూనిట్ ఒకే ప్రాంగణంలో కొనసాగుతున్నట్లు కనిపిస్తున్నప్పుడు.. ఒక్కో యూనిట్‌కు సంబంధించిన శాఖలు తమ తమ పరిధిలో మాత్రమే కాకుండా సమన్వయంతో మొత్తం ప్రాంగణాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆహార భద్రతను, సంబంధిత అగ్రికల్చర్ మరియు ఏడీఏ అధికారులు వ్యవసాయ ఉత్పత్తుల కార్యకలాపాలను, హెచ్-ఫాస్ అధికారులు తమ పరిధిలోని నాణ్యతా ప్రమాణాలను, నీటి సంబంధిత అధికారులు వాటర్ ప్లాంట్ నాణ్యతను, కాలుష్య నియంత్రణ అధికారులు పర్యావరణ అంశాలను, రెవెన్యూ మరియు స్థానిక సంస్థలు భూమి వినియోగం, నిర్మాణాలు, స్థానిక అనుమతులను పరిశీలించాల్సి ఉంటుంది. అయితే ఇన్ని విభాగాల పరిధికి సంబంధించిన కార్యకలాపాలు ఒకే ప్రాంగణంలో కనిపిస్తున్నప్పటికీ వాటిపై సమగ్ర తనిఖీలు జరిగాయా లేదా అన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్న.

వ్యవసాయ భూముల్లో భారీ షెడ్లు.. అనుమతులు ఉన్నాయా?

ఇదే సమయంలో వ్యవసాయ భూముల్లో భారీ షెడ్లు నిర్మించి ఇలాంటి కార్యకలాపాలు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలపైనా అధికారులు దృష్టి సారించాల్సి ఉంది. షెడ్ల నిర్మాణానికి అవసరమైన అనుమతులు ఉన్నాయా, భూమి వినియోగానికి సంబంధించి అనుమతులు తీసుకున్నారా, నిర్మాణాలు అనుమతించిన ప్లాన్ లప్రకారమే జరిగాయా, పారిశ్రామిక లేదా వాణిజ్య కార్యకలాపాలకు అవసరమైన అనుమతులు ఉన్నాయా అన్నది రెవెన్యూ, స్థానిక సంస్థలు, సంబంధిత శాఖల రికార్డులను పరిశీలిస్తేనే స్పష్టమవుతుంది. ఒకవేళ అన్ని అనుమతులు నిబంధనల ప్రకారమే ఉన్నట్లయితే అధికారులు వాటిని వెల్లడించడంలో ఎలాంటి సందేహం ఉండాల్సిన అవసరం లేదు.

మీడియా సంస్థ పేరు వినియోగంపై కూడా స్పష్టత అవసరం

ఈ వ్యవహారంలో స్థానికంగా ఒక వార్తా దినపత్రిక సంస్థకు ఎల్బీనగర్ జోన్ రిపోర్టర్/ఇన్‌చార్జ్‌గా రజినీకాంత్ రెడ్డి పేరు ప్రస్తావనకు వస్తున్న నేపథ్యంలో.. ఆయనకు ఖాతీజవఎ చీశీ.357లోని భూమి, షెడ్లు లేదా అక్కడ కొనసాగుతున్న యూనిట్లతో ఏదైనా సంబంధం ఉందా అన్నది పత్రాల ఆధారంగా స్పష్టం కావాల్సి ఉంది. అలాగే ఏదైనా మీడియా సంస్థ పేరు వ్యక్తిగత లేదా వ్యాపార కార్యకలాపాలకు ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలు ఉంటే.. సంబంధిత వ్యక్తి వివరణతో పాటు ఆ మీడియా సంస్థ యాజమాన్యం వైపు నుంచి కూడా స్పష్టత రావాల్సిన అవసరం ఉంది. ఈ కథనంలో ప్రస్తావించిన ఆరోపణలు, సందేహాలపై రజినీకాంత్ రెడ్డి వివరణను వార్త సంధ్య కోరుతోంది. ఆయన వివరణ అందిన వెంటనే అదే ప్రాధాన్యంతో ప్రచురించడానికి వార్త సంధ్య సిద్ధంగా ఉంది.

ప్రజా భద్రత ప్రభుత్వానికి పట్టదా?

ప్రజలు తినే ఆహారం ఒకే ప్రాంగణంలో తయారవుతోంది.. ప్రజలు తాగే నీరు అదే ప్రాంగణంలో శుద్ధి అవుతోంది.. అదే ప్రాంగణంలో కెమికల్ లేదా వ్యవసాయ ఇన్‌పుట్‌లకు సంబంధించిన కార్యకలాపాలు కొనసాగుతున్నట్లు కనిపిస్తోంది. ఈ మూడు కార్యకలాపాల మధ్య అవసరమైన భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అన్నది కేవలం ఒక వ్యక్తి లేదా ఒక సంస్థకు సంబంధించిన ప్రశ్న కాదు.. ఇది నేరుగా ప్రజల ఆరోగ్యం, ప్రజల భద్రతకు సంబంధించిన అంశం. ఇలాంటి పరిస్థితుల్లో సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెల్లడించాల్సిన బాధ్యత ఉంది.అధికారులకు తెలియకుండానే ఇంతటి కార్యకలాపాలు కొనసాగుతున్నాయంటే ప్రభుత్వ పర్యవేక్షణ వ్యవస్థ ఎక్కడ పనిచేస్తోంది అన్న ప్రశ్న తలెత్తుతుంది. తెలిసి కూడా తనిఖీలు, చర్యలు లేకపోతే మరింత తీవ్రమైన ప్రశ్నలు ఎదురవుతాయి. అనుమతులు ఉంటే ప్రజల ముందు పెట్టాలి.. నిబంధనల ప్రకారమే కార్యకలాపాలు కొనసాగుతున్నాయని అధికారులు స్పష్టం చేయాలి.. ఉల్లంఘనలు ఉంటే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి.

ప్రజలు తినే ఆహారం.. ప్రజలు తాగే నీరు.. వాటి పక్కనే కెమికల్ కార్యకలాపాలు..
ఇంత జరిగినా ప్రభుత్వానికి ప్రజా భద్రత పట్టదా..?
Survey No.357పై సమగ్ర తనిఖీ ఎప్పుడు..? ప్రజలకు
సమాధానం చెప్పేది ఎవరు..?



వార్త సంధ్య
vaartha sandhya
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు
vaarthasadhya@gmail.com
epaper.vaarthasadhya.com

యువసేన యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన సభ్యులు





మంథని, (వార్త సంధ్య)సెప్టెంబర్ 20:
మంథని మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డు కూచిరాజుపల్లిలో ఆదివారం యువసేన యూత్ ఆధ్వర్యంలో సభ్యులు, దాతలందరి సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దాతలు అందరికీ వారు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. యువసేన యూత్ ఆధ్వర్యంలో సభ్యులు ప్రతి సంవత్సరం గణపతి నవ రాత్రులు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతోంది. విఘ్నేశ్వరున్ని దర్శించుకుని భక్తులు తీర్థ, ప్రసాదాలు తీసుకుని నిష్ఠగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముసుకుల సహేందర్ రెడ్డి, కౌన్సిలర్లు జంబోజు సమ్మయ్య, ఎల్లంకి వంశీ, బిజెపి నాయకులు బోయిని నారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబటి సత్తయ్య, మాదేశి పద్మ యూత్ సభ్యులు అంబటి సాయి, దాసరి కుమార్, మాదేశి శ్రావణ్ కుమార్, మాదేశి మహేష్ కుమార్, చిప్ప వినోద్, వేముల మధు, కామణి పవన్, కామణి అభిలాష్, అంబటి సదానందం, అంబటి నర్సింగ్, అంబటి సాగర్, పెగడ రాజేష్ ప్రజలు పాల్గొన్నారు..

కొన్నె సర్పంచ్ స్వర్ణలత కుమారై సారీ ఫంక్షన్‌కు హాజరైన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



బచ్చన్నపేట(వార్త సంధ్య)సెప్టెంబర్ 20:
మండలంలోని కొన్నె గ్రామ సర్పంచ్ కోడూరు స్వర్ణలతశివకుమార్ గౌడ్ కుమారై ప్రసన్నలక్ష్మి నూతన వస్త్రాలాంకరణ ఫంక్షన్ ఆదివారం మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్ లో జరిగింది. ఈ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఫంక్షన్ కు హాజరై చిన్నారి ప్రసన్నలక్ష్మిని ఆశీర్వదించారు. ఆనంతరం బీఆర్ఎస్ నాయకులతో కలిసి భోజనం చేశారు.కార్యక్రమంలో రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు ఫిరోజ్, మాజీ అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి, నాయకులు, ఈదులకంటి ప్రతాప్ రెడ్డి,పులిగిల్ల పూర్ణచందర్,శ్రీధర్ గౌడ్, ఆరె రవికుమార్, రాములు,చంద్రకళ, భాస్కరెడ్డి, నీల కవిత, కళ్యాణి, పర్శరాములు, వెంకటేశ్, ముశిని రాజుగౌడ్, కోనేటి స్వామి, జితేందర్ రెడ్డి,రాజిరెడ్డి, మద్దికుంట రాధ,అజీమ్, తదితరులు పాల్గొన్నారు.

జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో త్రీడి ఆర్ట్ పైన ఉచిత అవగాహన కార్యక్రమం

మంథని, (వార్త సంధ్య)సెప్టెంబర్ 20:
మంథని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రముఖ అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్ట్ సింగారపు శివ రామకృష్ణ పిల్లలకు త్రీడి ఆర్ట్ పైన ఉచిత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు త్రీడీ ఆర్ట్ లో మెలకువలను ఎంతో ఆసక్తిగా నేర్చుకున్నారు. ఎంతో మంది పిల్లలు తాము గీసిన చిత్రాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. త్రీడి ఆర్ట్ ను నేర్పించే రాష్ట్రం దేశంలో మొదటి స్థానం తెలంగాణ అని అన్నారు. పిల్లలతో కలిసి త్రీడీ ఆర్ట్ చేయడం, నేర్పించడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుమలత, ఉపాధ్యాయులు పోచయ్య, భరత్ రెడ్డి, శ్రీనివాస్, సురేష్, విజయ్ కుమార్, శేషాద్రి, కేశవులు కుమార్, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, రమేష్, శ్రీకాంత్, రవీందర్, పరంజ్యోతి, పద్మ, మంజుల, సునీత, మాధవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

గణేష్ నవరాత్రి పాల్గొన్న డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి



ఉమ్మడి మహబూబ్నగర్ (వార్త సంధ్య)సెప్టెంబర్ 20:
గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఏఐపీసీ అధ్యక్షులు, వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు ఆదివారం సికింద్రాబాద్ లాలాపేట్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ మండపాలను సందర్శించి ఆ గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలోఏఐపీసీ సి.ఎస్ డ పి. ఆర్ డొమైన్ హెడ్ సందీప్ భూషణ్, ఫైనాన్షియల్ డొమైన్ హెడ్ వై. సంతోష్, ఎం.ఎస్ ఎం. ఈ డొమైన్ హెడ్ శశాంక్ పసుపులేటి, సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు నరైన్ రాజా, అడ్వకేట్ జగన్ మోహన్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

కలం విలువ కాపాడుకుందాం.. వృత్తి గౌరవం నిలబెట్టుకుందాం!

-మంచిర్యాల జిల్లా తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు పార్వతి సురేష్ కుమార్



,మంచిర్యాల్,(వార్త సంధ్య)సెప్టెంబర్ 20:
జర్నలిస్టు అంటే ఒకప్పుడు గౌరవం.. ఇప్పుడు అవహేళనా?
అక్షరం అంటే ఒకప్పుడు ఆయుధం.. ఇప్పుడు విలువలేని మాటా?
కలం అంటే ఒకప్పుడు సమాజాన్ని కదిలించిన శక్తి.. ఇప్పుడు కొందరికి హాస్యమా?
ఒక్కసారి మనల్ని మనమే ప్రశ్నించుకోవాల్సిన టైమొచ్చింది.
జర్నలిస్టు అంటే నాలుగు వార్తలు రాసేవాడు కాదు. సమాజంలో ఏం జరుగుతుందో గమనించి, తప్పును తప్పుగా.. ఒప్పును ఒప్పుగా చూపించే బాధ్యత ఉన్నోడు. ప్రజల గొంతుకగా నిలబడాల్సినోడు. కానీ ఈ మధ్య మన వృత్తి విలువను మనమే తగ్గించుకుంటున్నామా? అనే ఆలోచన ప్రతి జర్నలిస్టు మనసులో రావాలి.
అక్షరానికి విలువ లేకపోతే.. కలానికి గౌరవం ఎక్కడి నుంచి వస్తది?

మన కలం ఎవరి మీద కోపంతో నడవొద్దు. ఎవరి మెప్పు కోసం వంగొద్దు. ఎవరి ఒత్తిడికీ భయపడొద్దు. మనకు నచ్చినోడు కాబట్టి ఒకలా.. నచ్చనోడు కాబట్టి మరోలా రాస్తే, మనం మన వృత్తికి మనమే అన్యాయం చేసినట్టే. జర్నలిజంలో పోటీ ఉండొచ్చు.. అభిప్రాయాల్లో తేడా ఉండొచ్చు.. సంస్థలు వేరై ఉండొచ్చు. కానీ వృత్తి విలువ విషయంలో మాత్రం మనందరి బాధ్యత ఒక్కటే. మనల్ని చూసి సమాజం గౌరవించాలంటే ముందుగా మనం మన వృత్తిని గౌరవించాలి. వార్త కోసం పరుగెత్తే ముందు నిజం కోసం పరుగెత్తాలి. సంచలనం కోసం అక్షరాలను వాడటం కాదు.. సమాజానికి ఉపయోగపడేలా అక్షరాన్ని ఉపయోగించాలి. ఎవరైనా జర్నలిస్టును అవహేళన చేస్తే బాధపడటం కంటే.. మన కలానికి ఉన్న విలువను మన పనితో చూపించాలి. ఒక మంచి వార్త ఒక సమస్యకు పరిష్కారం చూపొచ్చు. ఒక నిజాయితీ గల కథనం ఒక నిరుపేదకు న్యాయం చేయొచ్చు. ఒక ధైర్యమైన అక్షరం అధికార యంత్రాంగాన్ని కదిలించొచ్చు. అలాంటి శక్తి మన కలంలో ఉన్నప్పుడు.. ఆ కలాన్ని మనమే చులకన చేసుకోవద్దు.
డబ్బు కోసం విలువలు అమ్ముకోవద్దు.
మెప్పు కోసం నిజాన్ని దాచొద్దు.
భయంతో అక్షరాన్ని ఆపొద్దు.
అహంకారంతో అక్షరాన్ని దుర్వినియోగం చేయొద్దు.
మన తర్వాతి తరం జర్నలిస్టులు మనల్ని చూసి నేర్చుకోవాలి.
"వాళ్లు కలాన్ని నమ్ముకున్నారు.. అందుకే సమాజం వాళ్లను గౌరవించింది" అని చెప్పుకునేలా మన ప్రయాణం ఉండాలి.
జర్నలిస్టు వృత్తికి గౌరవం బయట నుంచి ఎవడూ తెచ్చి పెట్టడు. మన ప్రవర్తనతో.. మన అక్షరంతో.. మన నిజాయితీతో మనమే సంపాదించుకోవాలి.
అందుకే జర్నలిస్టు మిత్రులారా..
మన మధ్య ఎన్ని విభేదాలున్నా పర్లేదు.. కానీ కలం విలువ తగ్గకుండా చూసుకుందాం.
ఎన్ని ఇబ్బందులొచ్చినా పర్లేదు.. కానీ వృత్తి విలువలను వదులుకోకుందాం.
ఎవరెంత అవహేళన చేసినా పర్లేదు.. కానీ మన పని ద్వారా మన విలువను నిరూపించుకుందాం.
కలం మన చేతిలో ఉన్నంత కాలం.. బాధ్యత మన భుజాల మీదే.
అక్షరం మనది అయినంత కాలం.. దాని విలువ కాపాడే బాధ్యత కూడా మనదే.
మన కోసం కాదు.. మన వృత్తి కోసం.
మన పేరు కోసం కాదు.. మన కలం గౌరవం కోసం.
మనమంతా ఒక్కటిగా నిలబడి.. జర్నలిజం విలువలను కాపాడుకుందాం.
పార్వతి సురేష్ కుమార్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషను

గణపతి హోమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు

రామగిరి,(వార్త సంధ్య)సెప్టెంబర్ 20:
ఆదివారం మంథని మున్సిపల్ రావుల చెరువుకట్టలోని హనుమాన్ ఆలయంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద గణపతి హోమంలో పాల్గొన్న రాష్ట్ర ఐటీ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మా నియోజకవర్గ ప్రజలందరికీ,పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లా వాసులందరికీ మరియు రాష్ట్ర ప్రజలందరీ శుభాకాంక్షలు తెలియజేస్తు ప్రజలందరూ సుఖసంతోషాలతో,అష్టైశ్వర్యాలతో ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని వారు కోరిన కోరికలు,విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వారు అనుకున్న పనులన్నీ సజావుగా జరిగేలా ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలని అందరూ బాగుండాలి అందులో మేముండాలి అని కోరుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ప్రజా సంకల్పంతో ముందుకెళ్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం మన ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను తీసుకెళ్తూ ముందుకు నడిపిస్తున్నాం. ఈరోజు



సంక్షేమంతో పాటు అభివృద్ధిని ఈ ప్రయత్న భాగంలోనే మొన్న ఈ మధ్య ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సింగరేణి ప్రాంతంలో ఉన్నటువంటి చాలా సంవత్సరాలుగా సింగరేణి ప్రాంతంలో స్థిర నివాసం ఏర్పరచుకున్న వారందరికీ పట్టాలను ఆ రోజు కాంగ్రెస్ పార్టీ హయాంలో రాజశేఖర్ రెడ్డి చాలామందికి రేగులరైజేషన్ చేయడం జరిగింది.ఈ ప్రాంతానికి సంబంధించి ప్రత్యేకంగా మా ప్రాంతం గోదావరిఖని,మంచిర్యాల,మందమర్రి గాని అదేవిధంగా కొత్తగూడెం గాని ఇల్లందు గాని ఇంకా మిగిలిపోయిన సింగరేణి స్థలాల సంబంధించి మరియు ఒక కమిటీ ఏర్పాటు చేసుకొని వెను వెంటనే వారికి పట్టాలు చేయాలని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆదేశించడం జరిగింది వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్న ఇంకా కూడా సింగరేణి కార్మికులకు గాని ఈరోజు గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి కార్యక్రమం ఎక్కడ కూడా విజ్ఞం కలగకుండా పేదవాడి ఇల్లు పూర్తి స్థాయిలో పూర్తి చేసుకునే విధంగా సొంత ఇంటి కల నెరవేర్చుకునే సంకల్పంతో మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అదే విధంగా పేదవారికి సమావేశం అనే సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని ఆ గణేశుని ఆశీస్సులు కోరుతూ లోకకల్యాణం గురించి రాష్ట్ర కల్యాణం గురించి ఈ ప్రాంత ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.
ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ కౌన్సిలర్స్ మండల కాంగ్రెస్ నాయకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ సంస్థ సమన్వయ సమావేశం

-మానవ హక్కుల ఉల్లంఘన, ప్రజా సమస్యలపై పోరాడుతాం

- యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ సంస్థ డైరెక్టర్, ఫౌండర్ డి కమలాకర్



, మేడిపల్లి; (వార్త సంధ్య)సెప్టెంబర్ 20:
మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ డైరెక్టర్ అండ్ ఫౌండర్ బి కమలాకర్ ఆధ్వర్యంలో యూనివర్సల్ హ్యూమన్ రైట్స్, అండ్ లీగల్ అవేర్నెస్ అసోసియేషన్ సభ్యుల సమన్వయ సమావేశం జరిగింది.
యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ నేషనల్ చైర్మన్ గా ప్రముఖ సినీ నటుడు సుమన్ తల్వార్ వ్యవహరిస్తున్న ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ నేషనల్ ప్రెసిడెంట్ రమేష్, నేషనల్ డైరెక్టర్ అడప ప్రవీక, తెలంగాణ మహిళా సెక్రెటరీ మేరాజ్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.
సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, మానవ హక్కుల ఉల్లంఘనలపై యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ సంస్థ పోరాడుతుందని, నేటి సమాజాన్ని పీడిస్తున్న అనేక సంఘటనలను సభ్యులకు వివరిస్తూ, మనకు నిత్యం జరిగే సమస్యలపై ఎలా పోరాడాలి? తప్పు చేసిన వారిని ఎలా ప్రశ్నించాలి అని అనేక విషయాలను కమిటీ సభ్యులకు క్షుణ్ణంగా వివరించారు. అన్యాయాన్ని ఎదిరిస్తూ, సామాన్య ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తులు యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ లో సభ్యులుగా చేరవచ్చని, సమ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావడమే తమ లక్ష్యమని డైరెక్టర్, ఫౌండర్ కమలాకర్ తెలిపారు.
కుల మతాలకు తావు లేకుండా, పార్టీలకతీతంగా ప్రజా సమస్యలపై మానవ హక్కుల ఉల్లంఘన పై యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ సంస్థ పనిచేస్తుందని, అదేవిధంగా సామాన్య ప్రజలకు చట్టాల పైన, లీగల్ వ్యవహారాల పైన అవగాహన కల్పిస్తున్నామని ఆయన అన్నారు. అనంతరం సభ్యులందరినీ ఘనంగా సన్మానించి సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక చవితి 39 వ వార్షికోత్సవ వేడుకలు

చండూరు (వార్త సంధ్య)సెప్టెంబర్ 20:
గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు సత్య హరిచంద్ర నగర్‌లో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ఏడవ రోజు ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అన్న ప్రసాద వితరణకు సహకరించిన ధోటి శ్రీనివాసులు దంపతులు, బొమ్మ కంటి దేవేందర్ దంపతులు, దోటి కిరణ్ కుమార్, నవ యువ యూత్ ఆధ్వర్యంలో



అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.భక్తిశ్రద్ధలతో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమం విజయవంతం కావడంతో నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు.

vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు
vaarthasadhya@gmail.com
epaper.vaarthasadhya.com

మాజీ సైనికుల కోసం ప్రతి జిల్లాలో కమ్యూనిటీ హాళ్లు





33 జిల్లాల్లో ఏర్పాటు చేయాలి: ఎక్స్ సర్వీస్‌మెన్ వెల్ఫేర్ అసోసియేషన్

హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) సెప్టెంబర్ 20.

: సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 33 జిల్లాల్లో 33 కమిటీ హాలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు మాజీ సైనికుల సంక్షేమ సమావేశాలకు మాజీ సైనికుల సమస్యలపై అవగాహన కార్యక్రమాలకు గణతంత్ర దినోత్సవం స్వతంత్ర దినోత్సవ కార్యక్రమాలకు ఆర్మీ డే నేవి డే ఏర్పోర్ట్ డే కార్గిల్ విజయ దివాస్ వంటి కార్యక్రమాలకు వీరమరణం పొందిన సైనికుల సంస్మాన కార్యక్రమాలకు మాజీ సైనికుల కుటుంబాలకు యువత దేశభక్తి సైనిక సేవలకు అవగాహన కార్యక్రమాలకు మాజీ సైనికుల ఉపాధి స్వయం ఉపాధి పునరావాస కార్యక్రమాలకు ఉపయోగించుకోవచ్చునని ఆయన తెలిపారు తెలంగాణ ఎగ్ సర్వీస్ మెన్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని 12 సంవత్సరాలుగా వివిధ సామాజిక వర్గాలకు సంక్షేమం కోసం అనేక కార్పొరేషన్ సంస్థలు ఏర్పాటు చేశారని అలాగే సైనికు ఉద్యోగుల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు తెలంగాణ మాజీ సైనికుల కోసం ప్రత్యేక హోసింగ్ పాలసీ రూపొందించాలని 33 జిల్లాల్లో ప్రభుత్వ భూములు గుర్తించి అర్హులైన మాజీ సైనికులకు 175 చదరపు గజాల విమాస స్థలాలు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు మాజీ సైనికులకు హౌసింగ్ సొసైటీలకు ప్రభుత్వ స్థలాలు కేటాయింపులకు ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించాలని ఆయన డిమాండ్ చేశారు జిల్లాల వారిగా ఎక్స్ సర్వీస్మెన్ హౌసింగ్ సెంటర్స్ నిర్వహించాలని దేశాన్ని కాపాడిన సైనికుడికి సొంత ఇంటి భద్ర కల్పించాలని 175 గజాల హౌసింగ్ ప్లాట్ మాజీ సైనిక గౌరవానికి బాటగా ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు జిల్లాల వారిగా జాబితాను భూముల వివరాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు ప్రస్తుతం భూమి ఎవరి పరిధిలో ఉందో వెల్లడించాలని చట్టపరంగా తిరిగి స్వాధీనం చేసుకోవాల్సిన భూములు ప్రభుత్వ స్వాధీనం చేసుకోవాలి అరద గల మాజీ సైనికులకు పునరావాసానికి ఉపయోగించే విధంగా చట్టం రూపొందించాలని ఆయన కోరారు ధరణి భూమి భారతి భూ రికార్డులపై సమగ్ర ఆడిట్ చేయాలని అసైన్డ్ భూములలో మాజీ సైనికులకు అన్యాయం జరుగుతుందని ఆయన చెప్పారు మాజీ సైనికుల ఉద్యోగ పునరావసంపై ప్రత్యేకంగా ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు రిజర్వేషన్ కేవలం రోస్టర్ లో ఉండటం కాదు అర్హులైన మాజీ సైనికులకు ఆ పోస్టులు వాస్తవంగా దక్కే విధంగా రూపొందించాలని ఆయన డిమాండ్ చేశారు 190 పోస్టుల భర్తీపై శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన కోరారు టీజీపీఎస్సీ ఉద్యోగాలలో మాజీ సైనికులకు అన్యాయం జరుగుతుందని సైనికుల పిల్లలకు ఉద్యోగాల్లో స్థానికత సమస్య ఉండకుండా చూడాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు అన్యాయం జరుగుతుందని హౌసింగ్ సొసైటీలో మాజీ సైన్యం జరుగుతుందని సైనిక సంక్షేమ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు తెలంగాణ ఎక్స్ సర్వీస్ మెన్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి మాజీ సైనికుల కోసం ప్రతి జిల్లాలో కమిటీ హాల్ ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు ఈ సమావేశంలో సిద్దిపేట జిల్లా ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నీలం చంద్రం ఉపాధ్యక్షులు స్మైలాబ్ రెడ్డి కమిటీ సభ్యులు మాజీ సైనికులు సంతోష్ రఘు తదితరులు పాల్గొని ప్రసంగించారు

నిరుపేద కుటుంబానికి షరీఫ్ అండ.. 25 కిలోల బియ్యం అందజేత



దుబ్బాక ప్రతినిధి (వార్త సంధ్య)సెప్టెంబర్ 20:
దుబ్బాక మండల పరిధిలోని పెద్దచీకోడ్ గ్రామానికి చెందిన బోనగంటి వెంకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో, ఆయన కుటుంబాన్ని 1వ వార్డు మెంబర్ షరీఫ్ పరామర్శించారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబానికి 25 కిలోల బియ్యాన్ని అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా షరీఫ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని తెలిపారు. కష్టాల్లో ఉన్న నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.కార్యక్రమంలో వార్డు ప్రజలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు రాజ్యాధికారం రావాలంటే ఐక్యంగా కృషి చేయాలి

-133 కులాల బీసీలు ఏకతాటిపైకి రావాలి: సిద్ధాంతం శ్యామల



హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) సెప్టెంబర్20.
ఆదివారం నాడు బేగంపేటటూరిజం ప్లాజా లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ కులగనన చేపడుతామని చెప్పి ఇంతవరకు కులగనన చేపట్టలేదని ఆమె విమర్శించారు . రాష్ట్రంలో బీసీ అధికారంలోకి వస్తే ఒక మహిళను ముఖ్యమంత్రి చేయవలసిన బాధ్యత బీసీలపై ఉందని ఆమె చెప్పారు ఇటీవల బెంగళూరు రాష్ట్రంలో జరిగిన సమావేశంలో పాల్గొని బీసీ బీసీలంతా ఐక్యంగా ఉండాలని, బీసీ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపు ఇవ్వడం జరిగిందని ఆమె చెప్పడం జరిగిందని అన్నారు జాజుల శీనన్న నాయకత్వంలో డిసెంబర్ మాసంలో ఢిల్లీలో మహా ధర్నా నిర్వహించడం జరుగుతుందని జంతర్మంతర్ లేదా రామ లీల మైదాన్ లో ఉంటుందని ఆమె చెప్పారు రెండు రోజులపాటు ధర్నా పోరాటాలు నిర్వహిస్తామని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుంచి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని బీసీ హక్కుల గురించి తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆమె చెప్పారు ఓ బీసీల ఐక్యత చాటాలని ఆమె కోరారు

రైతు బజార్ లో పారిశుద్ధ్య లోపాలు పాడైన కూరగాయల పై కాలు పెట్టి జారిపడి మహిళ కు గాయాలు



వార్త సంధ్య కూకట్‌పల్లి :
అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్
కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ జేఎన్‌టీయూ సమీపంలోని రైతు బజార్‌లో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేకపోవడంతో ప్రమాదం చోటుచేసుకుంది రైతు బజార్‌కు కూరగాయలు కొనుగోలు చేసేందుకు వచ్చిన ఓ మహిళ అక్కడ నేలపై పేరుకుపోయిన పాడైన కూరగాయలపై కాలు పెట్టడంతో అదుపుతప్పి జారిపడి కిందపడిపోయినట్లు స్థానికులు తెలిపారు
ఈ ఘటనలో మహిళ వెన్నుపూసకు బలమైన గాయం అయినట్లు సమాచారం ప్రమాదాన్ని గమనించిన అక్కడి వ్యాపారులు, ప్రజలు వెంటనే ఆమెను సమీపంలోని రాందేవ్ హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందించేలా చర్యలు తీసుకున్నారు రైతు బజార్‌లో పాడైపోయిన కూరగాయలు వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ వాటిని సకాలంలో తొలగించకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు కూరగాయల కోసం రైతు బజార్‌కు వస్తుంటారని, ఇలాంటి ప్రదేశాల్లో పారిశుద్ధ్య నిర్వహణ నేల శుభ్రత వ్యర్థాల తొలగింపు విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని వారు కోరుతున్నారు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జవీజ అధికారులు వెంటనే రైతు బజార్‌ను పరిశీలించి పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపరచాలని, పాడైన కూరగాయలు మరియు వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు అదేవిధంగా రైతు బజార్ లోని నేలపై జారే పదార్థాలు పేరుకు పోకుండా క్రమం తప్పకుండా శుభ్ర పరిచేలా సిబ్బందిని ఏర్పాటు చేయడంతో పాటు ప్రజల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు

250 మందికి పైగా మహిళలతో లలితా సహస్రనామ పారాయణం.

- మహా హారతితో మార్మోగిన దుబ్బాక



దుబ్బాక ప్రతినిధి (వార్త సంధ్య)సెప్టెంబర్ 20
కత్తి కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ సిద్ధి వినాయక స్వామివారి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు కత్తి కార్తిక గౌడ్ అక్క ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 250 మందికి పైగా మహిళలతో సామూహిక లలితా సహస్రనామ పారాయణం నిర్వహించారు. అనంతరం మహా హారతి కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అందే గ్రామ భజన సంఘం సభ్యులు భక్తి గీతాలతో భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ నిర్వహిస్తున్న నిత్య అన్నప్రసాద వితరణలో కత్తి కార్తిక గౌడ్ అక్క స్వయంగా భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు. సాయంత్రం చిన్నారుల కోసం ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించారు. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. నవరాత్రి ఉత్సవాలకు రోజురోజుకూ భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోందని, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందుతూ తీర్థప్రసాదాలు స్వీకరిస్తుండటం ఆనందంగా ఉందని కత్తి కార్తిక గౌడ్ అక్క తెలిపారు.

కోకాపేటలో మున్నూరుకాపు ఆత్మగౌరవ భవన పనుల పర్యవేక్షణ

-నాణ్యతా ప్రమాణాలతో నిర్మాణం వేగవంతం చేయాలని నిర్ణయం



హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య)సెప్టెంబర్ 20. :
కోకాపేట మున్నూరుకాపు ఆత్మగౌరవ భవన నిర్మాణపు పనులను బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి,కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఆర్టీసీ మాజీ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్,మున్నూరుకాపు కార్పోరేషన్ ఛైర్మన్ బొమ్మా శ్రీరామ్ చక్రవర్తి, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సత్తు మల్లేష్,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు,ట్రస్ట్ బోర్డు సభ్యులు సర్దార్ పుటం పురుషోత్తమ రావులు పర్యవేక్షించారు.హైదరాబాద్ శివార్లలోని కోకాపేట నియోపోలీస్ సమీపాన ఆత్మగౌరవ భవన నిర్మాణం కోసం ప్రభుత్వం 5 ఎకరాల భూమిని మున్నూరుకాపు ఫౌండేషన్ (ట్రస్ట్ బోర్డు)కు కేటాయించిన విషయం తెలిసిందే.భవన నిర్మాణం (టవర్స్) జరుగుతున్న కోకాపేట వద్ద ఫౌండేషన్ ఛైర్మన్, ఎంపీ రవిచంద్ర అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశానికి మున్నూరుకాపు ప్రముఖులు హాజరై పనులు మరింత వేగవంతంగా కొనసాగేందుకు గాను పలు సూచనలు చేశారు,సలహాలిచ్చారు.సమావేశానికి ట్రస్ట్ బోర్డు సభ్యులు గాలి అనిల్ కుమార్,సీ.విఠల్,రౌతు కనకయ్య, రమేష్ హజారీ,పన్నాల విష్ణువర్ధన్ తదితరులు హాజరయ్యారు. భవిష్యత్తు తరాల వారి అవసరాలకు అనుగుణంగా టవర్స్ నిర్మాణం జరగాలని,ప్రతినెల రెండో శనివారం ట్రస్ట్ బోర్డు సమావేశం కావాలని నిర్ణయించారు.నిధుల సమీకరణకు ఆరుగురితో ఒక కమిటీని ఏర్పాటు చేశారు.నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణపు పనులను మరింత ముమ్మరంగా కొనసాగించాలని సమావేశంలో నిర్ణయించారు. సమావేశానికి సంఘం ప్రముఖులు సుంకర బాలకిషన్,మీసాల చంద్రయ్య, ఏనుగుల రాజేందర్,గోపాల గణేష్,దేపాల గంగాధర్,మరికల్ పోత సుధీర్ కుమార్,ఆకుల రజిత్ కుమార్,కల్లూరి హనుమంతరావు,ఆవుల రామారావు,లవంగాల అనిల్,కాశెట్టి కుమార్,ఆకుల స్వామి వివేక్ పటేల్,తోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో వైభవంగా గణనాథునికి అన్నదానం

వార్త సంధ్య కూకట్‌పల్లి :
కూకట్‌పల్లి భారతీయ జనతా పార్టీ కార్యాలయ ప్రాంగణంలో “కూకట్‌పల్లి వినాయక భక్త బృందం” ఆధ్వర్యంలో కొలువుదీరిన శ్రీ బొజ్జ గణపతి స్వామివారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు సౌజన్యంతో ఈ కార్యక్రమం రూపుదిద్దుకుంది.
అన్నదాన పంపిణీకి ముందు స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వేడుకకు కూకట్‌పల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీ హనుమంతరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించి తన సేవా నిరతిని చాటుకున్నారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదం అందించడం ఎంతో సంతోషాన్నిచ్చిందని ఈ సందర్భంగా నిర్వాహకులు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ నాయినేని సూర్యప్రకాష్ రావు, నాయకులు హర్షణపల్లి సూర్యారావు, చౌదరి నర్సింగరావు, నాయినేని పద్మారావు, చౌదరి సూర్యారావు తదితర ముఖ్య నేతలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు
vaarthasadhya@gmail.com
epaper.vaarthasadhya.com

సంపాదకీయం

ఈ చట్టాన్ని చుట్టచుట్టి...



దేశంలో అన్నిరకాల అవినీతినీ అరికట్టేందుకు తీసుకునే చర్యలకు మొదటి మెట్టుగా రాజకీయ అవినీతిని అరికట్టేందుకు పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ఎంతో ఉపయోగకరంగా ఉండగలదని 1980ల నాటి కేంద్ర విజిలెన్స్ కమిషనర్ ఒకరు అభిప్రాయపడ్డారు. 1985 లో రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం తీసుకురావాలని సంకల్పించిన సందర్భంలో ఆ పెద్దాయన ఇలా వ్యాఖ్యానించారు. ప్రజాజీవన ప్రక్షాళనలో ఇది మొదటి అడుగు కాగలదని ఈ చట్టం తెచ్చిన ఆనాటి ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ ఆశాభావం వ్యక్తం చేసారు. ఎంతటి బలమయిన చట్టాలనయినా తూట్లు పొడవగల సామర్థ్యం మన రాజకీయ పార్టీలకూ, ప్రజాప్రతినిధులకు ఉంటుందని ఆ ఇద్దరూ అప్పట్లో ఊహించి కూడా ఉండరు. అందుకే ఈ చట్టంవల్ల దేశానికి మంచి జరుగుతుందని ఆశించారు. దేశ పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను రక్షించి, దాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ చట్టం ఏర్పడింది. చాలాకాలం తర్జనభర్జనల తరువాత ఈ చట్టం వచ్చింది. ఒక అంచనా ప్రకారం 1967, 1971 సార్వత్రిక ఎన్నికల్లో మన దేశంలో అటు లోక్‌సభకు గాని, ఇటు రాష్ట్రాల శాసనసభలకు గాని ఎన్నికైన దాదాపు నాలుగువేలమంది ప్రజా ప్రతినిధులలో యాభై శాతంమంది అంటే, దాదాపు రెండువేలమంది తాము గెలిచిన పార్టీ నుంచి ఫిరాయించి వేరే పార్టీలలో చేరినవారే. దీనివల్ల దేశంలో ఆ కాలంలో తీవ్రమయిన రాజకీయ సంక్షోభం నెలకొన్నది. ఈ కారణం చేతనే పార్టీ ఫిరాయింపుల్ని నిరోధించడానికి ఒక చట్టం తేవాలన్న ఆలోచన అప్పుడు మొదలై రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి అయ్యాక 1985 లో చట్టరూపం దాల్చింది. ఆ తరువాత 2003 లో అటల్ బిహారీ వాజపాయి ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో ఈ చట్టాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు రాజ్యాంగ సవరణ తీసుకొచ్చారు. ఈ సవరణలతో కూడిన చట్టం 2004 లో మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి గా ఉన్న కాలంలో అమల్లోకి వచ్చింది. ఈ చట్టం ప్రకారం అనర్హతకు గురైన మొట్టమొదటి ప్రజాప్రతినిధి మిజోరాం రాష్ట్రానికి చెందిన లాల్ డు హేమా. 1984లో ఆయన కాంగ్రెస్ అభ్యర్థిగా లోక్‌సభకు ఎన్నికై 1986లో పార్టీ సభ్యత్వం వదులుకోవడంతో 88 నవంబర్ లో లోక్‌సభ స్పీకర్ ఆయనను అనర్హుడిగా ప్రకటించారు. ఈ చట్టం ప్రకారం అనర్హతకు గురైన తొలి శాసనసభ్యుడు కూడా లాల్ డు హేమానే. 2018లో మిజోరాం శాసనసభకు స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికైన హేమా తర్వాత మిజోరాం పీపుల్స్ మూవ్‌మెంట్ పార్టీలో చేరడంతో 2020 లో అనర్హతకు గురయ్యారు. స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికైతే ఏ రాజకీయ పార్టీలోనైనా చేరే స్వేచ్ఛ ఉంటుందని భ్రమ పడేవాళ్లకు ఇదొక గుణపాఠంగా ఉంటుంది.

ఇప్పుడెందుకు మనం ఈ పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని గురించి మాట్లాడుకుంటున్నాం? నిజానికి ఎనభై అయిదులో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని తేవడం, ఆ తర్వాత దాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసే ఆలోచనతో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం 2003లో కొన్ని సవరణలు తీసుకురావడం, ఆ సవరణలతో కూడిన కొత్త చట్టాన్ని 2004లో కాంగ్రెస్ నాయకత్వంలోని యుపిఎ ప్రభుత్వం ఆమోదించి అమలులోకి తీసుకురావడం జరిగింది. ఈ ప్రక్రియను ఒకసారి గమనించినట్టయితే నాటినుండి నేటివరకు కూడా ఈ చట్టం తేవడం గాని, సవరణలు చేయడం గాని అన్నీ ఒక ప్రహసనంగానే కనిపిస్తాయి. ఈ మాట ఎందుకు అనవలసి వస్తున్నదంటే ఈ చట్టంలో ఉన్న లొసుగులను ఆధారంగా చేసుకుని ఈ నలభై ఏళ్ల కాలంలో దేశంలో దాదాపు అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు చట్టసభలలో తమ బలాన్ని పెంచుకోవడానికి ప్రయత్నిస్తే, వ్యక్తిగత ప్రయోజనాలో, అధికార ప్రాపకమో, మరొకటో ఆశించి చాలామంది ప్రజాప్రతినిధులు గోడదూకడం జరుగుతున్నందువల్ల. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని ఎవరికివారే తమకు అనుకూలమైన విధంగా అన్వయించుకున్నారు. ఆ క్రమంలో ఒక మంచి ఉద్దేశంతో మనం రూపొందించుకున్న చట్టాన్ని ఎవరి శక్తి మేరకు వారు తూట్లు పొడిచారు. ఇక ప్రస్తుతానికి వస్తే శుక్రవారం రోజున తెలంగాణలో శాసనసభ సమావేశాలు జరుగుతున్న సమయంలోనే శాసనసభ్యుడు దానం నాగేందర్ ఇందిరమ్మ ఇళ్ళ కేటాయింపు వ్యవహారంలో అధికారుల నిర్లక్ష్య ధోరణి కారణంగా శాసనసభ్యుల హక్కులకు భంగం వాటిల్లుతున్నదని, వాటిని పరిరక్షించే చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు నివేదిస్తున్న సమయంలోనే తెలంగాణ హైకోర్టు ఆయన శాసనసభ్యుడిగా అనర్హుడంటూ తీర్పును ప్రకటించింది. ఇది కచ్చితంగా ఒక చారిత్రకమైన తీర్పు. మిజోరాం ప్రజాప్రతినిధి లాల్ డు హేమా మొదలుకొని దానం నాగేందర్ వరకూ పార్టీ ఫిరాయింపుల నిరోధానికి జరిగిన ప్రయత్నాలు, చట్టంలోని లొసుగులను ఆధారం చేసుకుని తమకు అనుకూలంగా వాటిని మలుచుకుని రాజకీయ పక్షాలు తప్పించుకుపోయిన తీరును బట్టి కచ్చితంగా ఈ చట్టానికి కాలం చెల్లిందని, దీనిని చుట్టచుట్టి బంగాళాఖాతంలో పడేసి ఒక కొత్త చట్టాన్ని రూపొందించుకోవాల్సిన అవసరం చాలా ఉన్నదని మన రాజకీయ పార్టీలు, వాటి ద్వారా చట్టసభలకు ఎన్నికవుతున్న ప్రజా ప్రతినిధులు పదేపదే రుజువు చేస్తున్నారు. ఫిరాయింపులకు ఒక చారిత్రక నేపథ్యం కూడా ఉన్నది. 1967 లో హర్యానా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన గయాలాల్ అనే శాసనసభ్యుడు ఒకేరోజున రెండు రాజకీయ పార్టీలలోకి మారాడు. అంతేకాదు, ఆయన పదిహేను రోజుల్లో మూడు పార్టీలు మారాడు. ఇది ఆనాడు దేశ రాజకీయాల్లో పెద్ద చర్చనీయాంశంగా మారింది. తరువాత అదే హర్యానా రాష్ట్రంలో 1980 లో జరిగిన ఒక మహా ఫిరాయింపు వల్ల పార్టీలు ఫిరాయించే వారికి 'ఆయా రాం గయా రాం' అనే పేరు స్థిరపడింది. గయాలాల్ వ్యక్తిగా పార్టీలు మారితే భజన్ లాల్ మొత్తం శాసనసభా పక్షాన్నే ఫిరాయింపజేసి ఫిరాయింపులకే కొత్త అర్థం చెప్పారు. ఎమర్జెన్సీ అనంతరం ఏర్పడిన జనతా పార్టీ ప్రభుత్వాన్ని హర్యానాలో కూడా ఏర్పాటుచేసి ముఖ్యమంత్రి అయిన భజన్ లాల్ 1980 మధ్యంతర ఎన్నికలలో ఇందిరాగాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభంజనం వీచగానే మొత్తం బోర్డు తిప్పేసి శాసనసభాపక్షాన్నే ఫిరాయింపచేసాడు ఇన్ని ఘటనల కారణంగా వచ్చిన పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ఆనాడే మరింత పకడ్బందీగా రూపొందించి ఉండాల్సింది. అందుకే ఇప్పుడు దాని స్థానంలో ఒక కొత్త చట్టం రావాల్సిన అవసరం ఉన్నది. పార్టీ ఫిరాయింపుల వ్యవహారం న్యాయస్థానాల వరకూ వెళ్ళవలసిన అవసరం రాకుండా, సభాపతుల రాజకీయ మొహమాటాలకు తావు లేకుండా ఫిరాయించిన మరుక్షణం సభ్యత్వం కోల్పోయే విధంగా కొత్త చట్టం ఉండాలి. అదే జరిగితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డనాటి నుండి ఇప్పటివరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో అధికార రాజకీయ పార్టీలు ఆడిన నాటకాలకు తెర పడుతుంది. ఉమ్మడి రాష్ట్రం విడిపోగానే ఇక్కడా అక్కడా అధికారంలోకి వచ్చిన పార్టీలు ఫిరాయింపుల విషయంలో విపరీత పోకడలకు పోయాయి. ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబునాయుడు ప్రతిపక్షంనుండి 23 మంది శాసనసభ్యులను కొంటే, తెలంగాణలో కె. చంద్రశేఖరరావు ఏకంగా తెలుగుదేశం శాసనసభ్యుడిని మంత్రివర్గంలో చేర్చుకుని తదుపరి ప్రతిపక్ష శిబిరాలను ఖాళీ చేసారు. ఇక మళ్ళీ తెలంగాణలో ప్రస్తుత పరిస్థితికే వస్తే దానం నాగేందర్ శాసన సభ్యత్వాన్ని రద్దు చేసిన న్యాయస్థానం ఆయనతోబాటు భారత రాష్ట్ర సమితినుండి కాంగ్రెస్ కు ఫిరాయించిన మిగిలిన తొమ్మిదిమంది శాసనసభ్యుల విషయంలో ఏం చేస్తుంది అన్నది ఇప్పుడు కీలకంగా మారింది. నాగేందర్ కు, మిగిలినవారికి ఒక తేడా అయితే ఉంది. నాగేందర్ భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా శాసనసభకు గెలిచి వచ్చి ఆ తరువాత కొద్దిమాసాలకే కాంగ్రెస్ బీ ఫామ్ తీసుకుని ఆ పార్టీ టికెట్ మీద లోక్‌సభకు పోటీ చెయ్యడంతో పార్టీ ఫిరాయింపు రూఢీ అయింది.

డిజిటల్ చీకట్లలో చిన్నారులకు ఆశాదీపం



డిజిటల్ విప్లవంలో భాగమైన సోషల్ మీడియా మానవ సంబంధాలను, సమాచార మార్పిడిని వేగవంతం చేసినప్పటికీ, దాని వెనుక దాగి ఉన్న చేదు నిజం నేడు యావత్ సమాజాన్ని తీవ్ర భయాందోళనలకు గురిచేస్తోంది. ముఖ్యంగా నిరపరాధులైన చిన్నారులపై జరుగుతున్న ఆన్‌లైన్ లైంగిక వేధింపులు, వారి అశ్లీల దృశ్యాల ప్రసారం నైతిక సరిహద్దులన్నింటినీ తుడిచిపెట్టేస్తున్న దారుణమైన నేరం. ఈ నేపథ్యంలోనే చిన్నారులపై లైంగిక వేధింపులకు సంబంధించిన సమాచారాన్ని ఇకపై నేరుగా భారతీయ దర్యాప్తు సంస్థలకే అందజేస్తామని సోషల్ మీడియా దిగ్గజం 'మెటా' తాజాగా అంగీకరించడం ఆహ్వానించదగిన పరిణామం. కేంద్ర ప్రభుత్వం ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లపై తీవ్రమైన ఒత్తిడి తెచ్చి, చట్టపరమైన బాధ్యతను గుర్తుచేసిన తర్వాతే ఈ నిర్ణయం వెలువడింది. ఇప్పటివరకు ఇలాంటి దురాగతాలకు సంబంధించిన సమాచారం అమెరికాకు చెందిన 'నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్‌ప్లాయిటెడ్ చిల్డ్రన్' (ఎన్‌సిఎంఇసి) ద్వారా చుట్టూ తిరిగి భారతీయ ఏజెన్సీలకు చేరేది. ఆ సుదీర్ఘమైన ప్రక్రియలో ఎంతో కీలకమైన సమయం వృథా కావడంతోపాటు బాధితులకు తక్షణ న్యాయం అందించడం లేదా నేరస్థులను సకాలంలో పట్టుకోవడం కష్టంగా మారేది. ఆ మధ్యవర్తిత్వపు అడ్డంకులను తొలగించి, మెటా నేరుగా భారత దర్యాప్తు సంస్థలకే నివేదించడానికి ముందుకు రావడం అనేది సైబర్ భద్రతా వ్యవస్థలో ఒక రకమైన పురోగతి అని చెప్పవచ్చు. అయితే, ఈ అంగీకారం మాత్రమే డిజిటల్ ప్రపంచంలో మురిసిపోతున్న మన పిల్లలను సంపూర్ణంగా కాపాడేస్తుందని అనుకోవడం అమాయకత్వమే అవుతుంది. దర్యాప్తు సంస్థలకు సమాచారం ఇస్తామని చెప్పడం మొదటి అడుగు మాత్రమేనని కేంద్ర ప్రభుత్వ వర్గాలు సైతం స్పష్టం చేయడం వెనుక ఉన్న తీవ్రతను మనం అర్థం చేసుకోవాలి. మన దేశంలో ఇంటర్నెట్ చౌకగా మారడం, ప్రతి ఇంటా స్మార్ట్‌ఫోన్ల వినియోగం విపరీతంగా పెరగడంతో డిజిటల్ పరిజ్ఞానం లేని చిన్న పిల్లలు కూడా సులభంగానే ఈ డిజిటల్ ప్రపంచంలో చిక్కుకుంటున్నారు. దీనిని ఆసరాగా చేసుకుని వికృత మనస్తత్వం కలిగిన నేరగాళ్లు, గ్యాంగ్‌లు పిన్న వయస్కులను టార్గెట్ చేస్తున్నారు. డీప్‌ఫేక్ సాంకేతికత, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) సాధనాలు విస్తృతమయ్యాక లైంగిక వేధింపుల స్వరూపం మరింత ప్రమాదకరంగా మారింది. నిజమైన చిత్రాలను వికృతంగా మార్చడం నుంచి, నకిలీ ప్రొఫైళ్లతో పిల్లలను బురిడీ కొట్టించే వరకు సైబర్ నేరగాళ్లు ఆధునిక సాంకేతికతను ఆయుధంగా మలుచుకుంటున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో మెటా వంటి ప్రపంచ స్థాయి దిగ్గజాలు కేవలం చట్టపరమైన నోటీసులు వచ్చినప్పుడో, లేదా ప్రభుత్వాల ఒత్తిడి పెరిగినప్పుడో మాత్రమే స్పందించడం కాకుండా, స్వచ్ఛందంగా తమ అల్గారిథమ్‌లను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది. సామాజిక మాధ్యమాల వ్యాపార నమూనా ప్రధానంగా లాభాపేక్షతో, కంటెంట్ వీక్షణల (వ్యూస్) ఆధారంగా నడుస్తుంది. నేరపూరిత లేదా వికృత కంటెంట్ వ్యాప్తి చెందకుండా ఆపే ప్రక్రియలో ఈ ప్లాట్‌ఫామ్‌ల బాధ్యతారహిత వైఖరి గతంలో అనేకసార్లు బహిర్గతమైంది. ప్లాట్‌ఫామ్‌లలోని అల్గారిథమ్‌లు వినియోగదారులను నిమిషాల తరబడి తమ వైపు తిప్పుకోవడానికే ప్రాధాన్యత ఇస్తాయి తప్ప, పిల్లల భద్రతకు సంబంధించి పటిష్టమైన ఫిల్టర్లను స్వతంత్రంగా నిర్మించడంలో తరచుగా విఫలమవుతున్నాయి. ఒకపక్క లాభాలను కోట్లలో కొల్లగొడుతూ, మరోపక్క సామాజిక బాధ్యతను విస్మరించడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదనే సంకేతాన్ని భారత ప్రభుత్వం స్పష్టంగా పంపడం అభినందనీయం. భారతీయ చట్టాలకు లోబడి నడుచుకోవడం, ఇక్కడి కంటెంట్ నియంత్రణ వ్యవస్థలను పారదర్శకంగా ఉంచడం వంటి విషయాల్లో గ్లోబల్ టెక్ సంస్థలు కఠినమైన నిబంధనలను ఎదుర్కోవాల్సిందే. లీగల్ నోటీసులకు స్పందిస్తూ మెటా తీసుకున్న ఈ నిర్ణయం ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లకు కూడా ఒక హెచ్చరికలా పనిచేయాలి. కానీ కేవలం సమాచార మార్పిడితోనే నేరాలు ఆగిపోవు. మెటా సమాచారం ఇచ్చినా, దాన్ని స్వీకరించి అంతే వేగంగా చర్యలు తీసుకోగల సాంకేతిక, చట్టపరమైన సన్నద్ధత మన దర్యాప్తు సంస్థలకు ఉందా అన్నది ఇక్కడ కీలకమైన ప్రశ్న. మన సైబర్ క్రైమ్ విభాగాలకు అత్యాధునిక సాంకేతిక శిక్షణ, మౌలిక వసతులు, తగినంత సిబ్బందిని కేటాయించకపోతే, లభించిన సమాచారం మూలనపడే ప్రమాదం ఉంది. నేరం జరిగిన వెంటనే బాధితుడికి రక్షణ కల్పించడం, నేరస్థుడిని చట్టం ముందు నిలబెట్టడం, ఆ నివేదిత దృశ్యాలను ఇంటర్నెట్ నుంచి పూర్తిగా తుడిచిపెట్టడం అత్యంత త్వరితగతిన జరగాలి. దీనితోపాటు, డిజిటల్ సమాజంలో తల్లిదండ్రులు, పాఠశాలల పాత్ర కూడా ఏమాత్రం తక్కువ కాదు.

పిల్లలు ఇంటర్నెట్‌లో ఏం చూస్తున్నారు, ఎవరితో మాట్లాడుతున్నారు అనే అంశంపై నిరంతర పర్యవేక్షణ, అవగాహన ఉండాలి. విద్యాసంస్థల్లో సైబర్ సురక్షిత ప్రవర్తనపై బాలబాలికలకు ప్రత్యేకంగా అవగాహన కల్పించాలి. సైబర్ భద్రత అనేది కేవలం ప్రభుత్వం లేదా టెక్ కంపెనీల బాధ్యత మాత్రమే కాదు, ఇది సామాజిక విధి. మెటా అంగీకారం అనేది ఆన్‌లైన్ నేరాలపై జరుగుతున్న సుదీర్ఘ పోరాటంలో ఒక ఆశాకిరణం మాత్రమే. భవిష్యత్తులో మన పిల్లలకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన డిజిటల్ వాతావరణాన్ని అందించాలంటే చట్టాల కఠిన అమలు, టెక్నాలజీ నియంత్రణ, సామాజిక చైతన్యం త్రికరణ శుద్ధిగా ముందుకు సాగాల్సి ఉంది.

బ్రిటన్.. కర్మ రిటర్న్



రవి అస్తమించని సామ్రాజ్యంగా 19వ శతాబ్దంలో ప్రపంచాన్ని శాసించిన యునైటెడ్ కింగ్‌డమ్ ఇప్పుడు నాలుగు ముక్కలు అయ్యే సువర్ణను ఎదుర్కొంటోంది. స్కాట్లాండ్, వేల్స్, ఉత్తర ఐర్లాండ్ స్వాతంత్ర్యాన్ని సాధించుకోవడానికి సిద్ధపడుతుండటమే దీనికి కారణం. యునైటెడ్ కింగ్‌డమ్... యూరోప్‌లోని ఓ ప్రధాన దేశంగా, ఒకప్పుడు భారతదేశాన్ని పాలించిన దేశమని ప్రత్యేక తెలపాల్సింది లేదు. బ్రిటన్, ఇంగ్లాండ్ పేర్లు కూడా వ్యవహారంలో ఉన్నాయి. ఈ దేశానికి వేల సంవత్సరాల చరిత్ర ఉంది. అనేక ఆక్రమణలు, సామ్రాజ్యాల విస్తరణ, పారిశ్రామిక విప్లవం, ప్రజాస్వామ్య పరిణామాలు నమోదు కాబడ్డాయి. బ్రిటన్‌లో రాచరిక వ్యవస్థ కొనసాగుతున్నా... ప్రపంచానికి ఆధునిక పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను పరిచయం చేసిన ఘనత బ్రిటన్‌ది ఉంది. బ్రిటన్ పార్లమెంట్‌ను 'మదర్ ఆఫ్ పార్లమెంట్స్' అని పిలుస్తారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించి ప్రధానుడు ఎన్నికై పరిపాలన కొనసాగిస్తున్నారు. చరిత్రలోకి వెళ్తే సుమారు 80 ఏళ్ల క్రితం భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా అశేషంగా దేశాలను ఆక్రమించింది. రవి అస్తమించని సామ్రాజ్యాన్ని పాలించిన ఘనత బ్రిటన్‌కు ఉంది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత అన్ని దేశాలూ స్వాతంత్ర్యాన్ని పొందాయి. ఇప్పుడు ఏ చిన్న దేశంగా మిగిలిపోయిన యునైటెడ్ కింగ్‌డమ్‌కు కొత్త ముప్పు పొంచి ఉంది. ఒకప్పుడు రవి అస్తమించని సామ్రాజ్యాన్ని నిర్మించిన బ్రిటన్ ప్రజా ఆస్తులే నడిప బడింది. ఈ పెద్ద బ్రిటన్ భరత దేశాన్ని విభజించిన యునైటెడ్ కింగ్‌డమ్ ఇప్పుడు నాలుగు దేశాలుగా ముక్కలయ్యే పరిస్థితి ఏర్పడింది. యునైటెడ్ కింగ్‌డమ్ అంటే బ్రిటన్, స్కాట్లాండ్, వేల్స్, ఉత్తర ఐర్లాండ్ భాగాలుగా కలిగి ఉన్న సంయుక్త దేశం. కానీ ఇప్పుడు ఆ దేశాల అస్తిత్వమే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కాగా స్కాట్లాండ్, వేల్స్, ఉత్తర ఐర్లాండ్ ఫస్ట్ మినిస్టర్లు కలసి ఉమ్మడిగా సమావేశమై ఇంగ్లాండ్ నుంచి విడిపోయి స్వతంత్ర దేశాలుగా ఏర్పడటానికి అవసరమైన ప్రణాళికలు, భవిష్యత్ వ్యూహాలపైనా చర్చించారు. తమ భవిష్యత్తును తామే నిర్దేశించుకునే హక్కు ప్రజలకు ఉందని స్పష్టం చేస్తూ ఓ చారిత్రాత్మక ఒప్పందంపై సంతకాలు చేశారు. అనంతరం యునైటెడ్ కింగ్‌డమ్ నుంచి తాము విడిపోవడానికి రాజ్యాంగ ప్రక్రియను ప్రారంభించాలని ప్రధానమంత్రి రిషి సునక్‌ను డిమాండ్ చేశారు. యునైటెడ్ కింగ్‌డమ్ నుంచి విడిపోయి పూర్వ స్వయం ప్రతిపత్తి గల దేశాలుగా ఉండాలని స్కాట్లాండ్, వేల్స్, ఉత్తర ఐర్లాండ్ నేతలు బలంగా కోరుకుంటున్నారు. స్వాతంత్ర్యాన్ని కోరుకునే ఫస్ట్ మినిస్టర్లు ఒంటరిగా అధికారంలో ఉండటం అనే పోటీసారి అనే అడిగిస్తే ఆ కాలంలో ఇంగ్లాండ్ ఒకటే మిగులుతుంది. ఎడిన్‌బరోలో జరిగిన సమావేశంలో స్కాట్లాండ్ ఫస్ట్ మినిస్టర్, ఎస్ఎన్‌పీ నేత జాన్ స్విన్నీ, వేల్స్ ఫస్ట్ మినిస్టర్, ప్లాయిడ్ కామ్రీ పార్టీ నేత ఘన్ అన్ ఇవాన్స్, ఉత్తర ఐర్లాండ్ ఫస్ట్ మినిస్టర్, సిన్ ఫెయిన్ పార్టీ నేత మేరీ లూ మెక్‌డొనాల్డ్ పాల్గొన్నారు. వీరు సంతకం చేసిన ఈ అగ్రిమెంట్‌లోని అత్యంత కీలకమైన అంశం స్వయం నిర్ణయాధికారం. వెల్ష్ మినిస్టర్ల విలన్ క్రిస్టియన్ పార్లమెంట్, సార్వభౌమత్వ కాలం చెల్లిపోయిందనడానికి ఇంతకు మించిన సంకేతం లేదని ఒప్పందంలో పేర్కొన్నారు. రాజ్యాంగ మార్పులను సిద్ధంగా ఉంచాలని, తమ భవిష్యత్ యూరోపియన్ యూనియన్‌తో ముడిపడి ఉందని వీరు అందరి ఐక్యహోదా ప్రకటనను తెలియజేశారు. తమ సంస్థలను కాపాడు బాధ్యత స్వంత నిర్ణయాలు తామే తీసుకోవాలని స్కాట్లాండ్, వేల్స్, ఉత్తర ఐర్లాండ్ ప్రజల భావిస్తున్నారని నేతలు చెబుతున్నారు. ముఖ్యంగా స్కాట్లాండ్‌లో స్వతంత్ర దేశంగా మారాలనే ఉద్యమం అత్యంత బలంగా ఉంది. ముఖ్యంగా స్కాటిష్ నేషనల్ పార్టీ ఈ డిమాండ్ చేస్తోంది. వాస్తవానికి 2014లో స్వాతంత్రంపై ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. అప్పుడు 55% మంది ఇక్కడే కొనసాగాలని, 45% మంది స్వాతంత్ర్యానికి అనుకూలంగా ఓటేశారు. దీంతో స్కాట్లాండ్ స్వాతంత్ర్య ప్రయత్నం అప్పట్లో విఫలమైంది. అయితే బ్రెగ్జిట్ తర్వాత పరిస్థితులు మారాయని ఎస్ఎన్‌పీ వాదిస్తోంది. స్కాట్లాండ్ ప్రజల తయారీలోనే ఉంచాలని అనుకుంటున్నారని, ఈమాత్రం లండన్ నిర్ణయాలు కాకూడదు దానికి సరిపడదు, అలాగే తమ ప్రాంతంలోని వనరులు, సంపదపై సర్వాధికారం తమకే ఉండాలనుకుంటున్నారని చెబుతున్నారు. స్కాటిష్ నేషనల్ పార్టీ మరోసారి స్వాతంత్ర్యంపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించాలని డిమాండ్ చేస్తోంది. ఇక ఉత్తర ఐర్లాండ్ విషయానికొస్తే.. అక్కడి ప్రజల్లో బాహాటంగా వచ్చే ఉన్న రిపబ్లిక్ ఆఫ్ ఐర్లాండ్ దేశంలో కలిసిపోవాలని కోరుకుంటున్నారు. యునైటెడ్ కింగ్‌డమ్ పాలన నుంచి విడివడి, గతంలో తమకున్న గుర్తింపును తిరిగి పొందాలని కోరుకుంటున్నారు. బ్రెగ్జిట్ కారణంగా తాత్కాలికంగా సృష్టిస్తోందని అనుకుంటున్నారు. ఇక ఈ ఉద్యమాన్ని తామే చేసుకోవాలని, తదనంతర ప్రత్యేకాధికార భాష, సంస్కృతిని కాపాడుకోవాలని వేల్స్ ప్రజల ఆకాంక్షగా ఉందంటున్నారు. అయితే ఈ మూడు ప్రాంతాల ఫస్ట్ మినిస్టర్ల డిమాండ్లను ప్రధానమంత్రి అంగీకరించే పరిస్థితులు కనిపించడంలేదు. ఈ హెచ్చరికలు ప్రధాని పక్కనబెట్టారని, రాజ్యాంగ చర్యలు కంటే ప్రజల సంక్షేమాన్ని సంబంధించి చర్యలకే ఆయన ప్రాధాన్యమిస్తున్నారని అటార్నీ జనరల్ కార్యాలయం స్పష్టం చేసింది. విభజనకు బదులుగా ఉమ్మడి విలువలకు కట్టుబడి, సమస్య పరిష్కారానికి ప్రజలు కలిసి వచ్చినప్పుడే యొకే అభివృద్ధి సాధ్యం ఆక్షేపించవచ్చు. స్వాతంత్ర్యం, విభజన కంటే రాజ్యాంగ అంశాల కంటే ప్రజల లోతైన ఆర్థిక సమస్యలపై దృష్టి పెట్టాలని ప్రభుత్వం స్పష్టంగా పేర్కొంది. ప్రస్తుతం నేతల సంతకాల కలయిక ఒప్పందానికి తక్షణ ముప్పేమీ లేదు. దీనితో స్కాట్లాండ్, వేల్స్, ఉత్తర ఐర్లాండ్ వెంటనే బ్రిటన్ నుంచి విడిపోయే పరిస్థితి లేదు. అయితే రాజకీయంగా మాత్రం దీని ప్రభావం చాలానే ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మూడు ప్రాంతాల లండన్, రాజకీయ వ్యూహాలు ఖాళీ లేకపోవడంతో త్వరలోనే యునైటెడ్ కింగ్‌డమ్‌ను ఇబ్బందిపెడుతుందనడంలో సందేహం లేదు. కానీ బ్రిటన్ రాజకీయంలో ఆసక్తికర ప్రశ్నలు మరోసారి ప్రధాన రాజకీయ అంశంగా మారుతున్నాయి. ఇప్పటివరకు బ్రిటన్‌ను ఒక దేశంగా నిలబెట్టిన రాజకీయ వ్యవస్థకు ఈ మూడూ పెద్ద సవాల్‌గా మారనుంది. సుదీర్ఘ కాల భవిష్యత్తులో 'యునైటెడ్ కింగ్‌డమ్' కలిసి ఉంటుందా? లేక బ్రెగ్జిట్‌తో ఏర్పడ్డ విడతల విలీనంగా మిగులుతుందా అనే దానికి కాలమే సమాధానం చెప్పనుంది. కాగా ఐర్లాండ్ విభజన బ్రిటన్‌కు అట్రాక్షన్ ఏర్పడటానికి సంక్షోభం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. తాము ఈ అంశంపై జోక్యం చేసుకోలేదని కోరుకుంటున్నట్లు ప్రత్యామ్నాయం. అని ఎక్స్‌ప్రెసిడెంట్‌గా ఉన్నప్పటికీ, ఇప్పుడు జరుగుతున్న సంఘటనల ఆధారంగా ముందస్తు ఉన్న విడాకులపై అంశాన్ని ప్రశ్నించారు. ట్రంప్ వ్యాఖ్యల రేపిన 48 గంటల్లోనే ఆవాహన ఒప్పందంపై మూడు దేశాల సంతకాలు చేయడం గమనార్హం. 1922లో బ్రిటన్ నుండి ఐర్లాండ్ స్వాతంత్ర్యం పొందింది. అయితే ఉత్తర ఐర్లాండ్ మాత్రం యూకేలో ఉండిపోయింది. మరొక భాగం రిపబ్లిక్ ఆఫ్ ఐర్లాండ్ స్వతంత్ర దేశంగా మారింది. లండన్ ఒప్పందం ఈ భూగోళం మీద ఎక్కువ భాగాన్ని తన నియంత్రణలో ఉంచుకున్నారు. కానీ రెండో ప్రపంచ యుద్ధం తర్వాత బ్రిటన్ ప్రాబల్యం తగ్గిపోవడం మొదలైంది. ప్రస్తుతం బీబీసీ పరంగా ఈస్ట్ బ్రిటన్ ప్రపంచంలో ఐదో స్థానంలో ఉంది. నాలుగు దేశాలుగా విడిపోతే ఇంగ్లాండ్ ఐదో సంక్షోభ పడి స్థానానికి పడిపోతుంది. యూరోపియన్ శతాబ్దంలో ఇంగ్లాండ్ 40 శతాబ్దాన్ని కోల్పోవాల్సి వస్తుంది. నార్త్ సముద్రంలోని మొదటి చమురు, సహజ వాయువు నిల్వలు, పవర్ రెన్యూవబుల్ శక్తులూ స్కాట్లాండ్ దరిదాపుల్లో పరిమితం అయ్యాయి. ఐర్లాండ్‌పై పారమితిలో యూకే ఏటో అధికారంలో ఎవరిది దక్కుతుందో వర్తిం కూడా ఊహించవచ్చు. బాహ్యంగా యునైటెడ్ కింగ్‌డమ్ విచ్ఛిన్నమైతే మిగిలిన ఆ పెద్ద భాగం బ్రిటన్, విడిపోతే దాని రాజకీయ, ఆర్థిక పరిస్థితులు తీవ్రంగా ప్రభావితం అవుతాయి. ఆ పరిస్థితుల్లో ఐర్లాండ్ ఏకీకరణ వంటి ప్రశ్నలు ఇంకా భవిష్యత్తును మరింత ప్రమాదంలో పడేయనున్నాయి.

vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు
vaarthasadhya@gmail.com
epaper.vaarthasadhya.com

కేపీహెచ్‌బీ కాలనీ హాస్టల్‌లో బి.టెక్ విద్యార్థి ఆత్మహత్య

వార్త సంధ్య కూకట్‌పల్లి:

కె పి హెచ్ బి కాలనీ పరిధిలో ఉన్న ఓ హాస్టల్‌లో బీ.టెక్ విద్యార్థి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషాద సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పల్నాడు జిల్లా, రొంపిచర్ల మండలం, ముత్తనపల్లి గ్రామానికి చెందిన చిరుమామిళ్ల ప్రవీణ్ కుమార్ (23) ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ హైదరాబాద్ మాదాపూర్‌లోని ఒక హాస్టల్‌లో నివాసముంటున్నాడు.

వారం రోజుల క్రితం స్వగ్రామానికి వెళ్లిన ప్రవీణ్ కుమార్, ఈ నెల 19న తన బాబాయి కుమారుడైన వడ్లవల్లి గణేష్‌తో కలిసి తిరిగి హైదరాబాద్ చేరుకున్నాడు. అదే రోజు ఉదయం 8:00 గంటలకు కేపీహెచ్‌బీ కాలనీలో బస్సు దిగి, రోడ్డు నంబర్ 2, ధనలక్ష్మి టిఫిన్ సెంటర్ సమీపంలో ఉన్న శ్రీ బాలాజీ మేన్స్ హాస్టల్‌కు వెళ్లారు. ఒక రోజు ఇక్కడే ఉండి మరుసటి రోజు మాదాపూర్ హాస్టల్‌కు వెళ్తానని గణేష్‌కు



చెప్పడంతో, అతడు విధుల నిమిత్తం బయటకు వెళ్లాడు. ఆ తర్వాత ప్రవీణ్ కుమార్ హాస్టల్‌లోని బాత్‌రూమ్‌లోకి వెళ్లాడు. ఎంతసేపటికీ బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చిన తోటి హాస్టల్ వాసులు తలుపులు బద్దలుగొట్టి చూశారు. వర్షపు నీటి పైపు ఐరన్ రాడ్‌కు కండువాతో ఉరివేసుకుని ప్రవీణ్ కుమార్ వేలాడుతూ కనిపించాడు. సమాచారం అందుకున్న స్థానిక వైద్య సిబ్బంది వచ్చి పరిశీలించగా, అతడు అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. సంఘటనపై సమాచారం అందుకున్న మృతుడి తమ్ముడు, బి.టెక్ రెండో సంవత్సరం చదువుతున్న చిరుమామిళ్ల ధనుష్ (19) వెంటనే కేపీహెచ్‌బీకి చేరుకున్నాడు. ఏడాది క్రితం తండ్రి వదిలేసి వెళ్లడం, సరైన ఉద్యోగం లేకపోవడం, ఆర్థిక ఇబ్బందులు మరియు ఇతర వ్యక్తిగత కారణాల వల్ల తీవ్ర మానసిక ఒత్తిడికి గురైన ప్రవీణ్ కుమార్ ఈ దారుణానికి ఒడిగట్టి ఉండవచ్చని ధనుష్ తెలిపాడు. ఈ ఘటనలో ఎవరిపైనా అనుమానం లేదని వెల్లడిస్తూ, అన్న మృతిపై చట్టపరమైన విచారణ జరిపి అసలు కారణాలు తేల్చాల్సిందిగా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు...

రవీంద్రభారతిలో ఘనంగా 'సంగీత నృత్యోత్సవం'





- అలరించిన సకల కళల సమ్మేళనం

హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య)సెప్టెంబర్ 20. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం – భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో 'శ్రీ రాగరమ్య కల్చరల్ ఁ సోషల్ యాక్టివిటీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రవీంద్రభారతి మెయిన్ హాల్‌లో నిర్వహించిన "సంగీత నృత్యోత్సవం – సకల కళల సమ్మేళనం" కార్యక్రమం అత్యంత వైభవంగా, విజయవంతంగా పూర్తయింది. ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు సాగిన ఈ సాంస్కృతిక వేడుకలలో కళాకారుల ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన కళారత్న, హాస్యబ్రహ్మ, సీనియర్ పాత్రికేయులు డా॥ శంకర నారాయణ మాట్లాడుతూ.. సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత సమాజంలో అందరిపై ఉందన్నారు.

అద్భుతమైన ప్రదర్శనలు: సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు రమ్య పర్యవేక్షణలో జరిగిన ఈ ఉత్సవంలో ప్రముఖ గురువుల శిష్యులు తమ కళాప్రదర్శనలతో ఆకట్టుకున్నారు.

సంగీత ప్రదర్శనలు: సంగీత గురువులు కుమారి వేదుల శ్రీ అపర్ణ, శ్రీమతి చందన మనోహర్, శ్రీమతి స్వాతి అనుముగంటి, శ్రీమతి వాసంతి శర్మ శిష్యుల స్వరాలాపనలు వేదికను రంజింపజేశాయి.

నృత్య రూపకాలు: నృత్య గురువులు కుమారి సాయి సుప్రజ, కుమారి కీర్తన, కుమారి విజయలక్ష్మి, శ్రీమతి వీరలక్ష్మి, శ్రీమతి శ్రీవిద్య, శ్రీమతి యమునలతో పాటు కొరియోగ్రాఫర్ శ్రీ చందు దర్శకత్వంలో ప్రదర్శించిన నృత్యాలు సభను మురిపించాయి.

కార్యక్రమం ముగింపులో పాల్గొన్న గురువులను, కళాకారులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. వేదుకను విజయవంతం చేసిన అతిథులకు, కళాకారులకు, వీక్షకులకు మరియు సహకరించిన తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖకు సంస్థ అధ్యక్షురాలు రమ్య ధన్యవాదాలు తెలిపారు.

వినాయక చవితి ఉత్సవాలకు రూ.1.05 లక్షల విరాళం

-మాదారం సర్పంచ్ ఉమా నరేష్ దాతృత్వం

-16 నెలల గౌరవ వేతనాన్ని దేవాలయాల అభివృద్ధికి విరాళంగా ప్రకటించిన సర్పంచ్

-8 నెలల పదవీకాలంలో రూ.4 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మంజూరు



సింగరేణి ప్రతినిధి, సెప్టెంబర్ 20 (వార్త సంధ్య): సింగరేణి మండలం మాదారం గ్రామపంచాయతీ పరిధిలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మాదారం సర్పంచ్ ఉమా నరేష్ దాతృత్వాన్ని చాటుకున్నారు. వివిధ కాలనీలు, తండాల్లో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాలకు, దేవాలయాల అభివృద్ధి పనులకు కలిపి సుమారు రూ. 1.05 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మాదారం ఎస్టీ కాలనీలోని రామాలయంలో వినాయక యూత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉత్సవాల్లో సర్పంచ్ ఉమా నరేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామాలయ అభివృద్ధికి రూ. 20 వేలు, వినాయక విగ్రహానికి రూ. 10 వేలు, ఎస్టీ కాలనీలోని కుటుంబాలకు మహిళల కోసం రూ. 40,101 విలువైన చీరలను పంపిణీ చేశారు. అలాగే బీసీ కాలనీలోని వినాయక విగ్రహానికి రూ. 5 వేలు, ఎస్టీ కోయ కాలనీలోని వినాయక విగ్రహానికి రూ. 5 వేలు, గోవింద తండాలోని వినాయక విగ్రహానికి రూ. 5 వేలు అందజేశారు. మాదారం గ్రామంలోని ఇతర వినాయక ఉత్సవ కమిటీలకు కూడా ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉమా నరేష్ మాట్లాడుతూ, సర్పంచ్‌గా తనకు లభిస్తున్న నెలకు రూ. 6,500 గౌరవ వేతనాన్ని ఇప్పటివరకు వచ్చిన మొత్తంతో పాటు రానున్న 16 నెలల గౌరవ వేతనాన్ని కలిపి మొత్తం సుమారు రూ. 1.05 లక్షలను దేవాలయాల అభివృద్ధి పనులకు వినియోగించేందుకు విరాళంగా ప్రకటించడం సంతోషంగా ఉందని తెలిపారు. తన ఎనిమిది నెలల పదవీకాలంలో మాదారం గ్రామ



అభివృద్ధికి రూ. 3.20 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్, రూ. 20 లక్షలతో డ్రైనేజీ, రూ. 20 లక్షలతో సీసీ రోడ్లు, రూ. 20 లక్షలతో మహిళా భవనాలు, 30 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయించినట్లు తెలిపారు. మొత్తం సుమారు రూ. 4 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మంజూరు లభించిందన్నారు. గౌరవ ఎమ్మెల్యే రామదాస్ నాయక్, ఖమ్మం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సహకారంతో మాదారం గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. సర్పంచ్ ఉమా నరేష్ భర్త నరేష్ గత ప్రభుత్వ హయాంలో మూడు సార్లు ఉత్తమ సర్పంచ్ అవార్డులు అందుకున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లాలు మంగ, వార్డు సభ్యులు అజ్మీర శారద, అజ్మీర రజిని, అజ్మీర బాలాజీ, పాయం మునిందర్, వంకుతోడు భారతి, బానోత్ సౌందర్య, నగేష్, వినాయక యూత్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కాసాని లక్ష్మీనారాయణ, కిలారి అప్పారావు, కిలారి వెంకటేశ్వర్లు, గుర్రం నరసింహారావు, తుమ్మోజు రామ్మూర్తి, చిన్న సైదయ్య, అజ్మీర రవి, అజ్మీర మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

పద్మావతి ప్లాజాలో రక్తదాన శిబిరం,



వార్త సంధ్య కూకట్‌పల్లి:

రక్తదానం ప్రాణదానంతో సమానమనే సందేశంతో కూకట్‌పల్లి కేపీహెచ్‌బీలోని పద్మావతి ప్లాజాలో వినాయక నవరాత్రుల సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన పద్మావతి ప్లాజా నిర్వాహకులను తలసీమియా ఁ సికిల్ సెల్ సొసైటీ, హైదరాబాద్ ప్రతినిధులు అభినందిస్తూ స్మారక పురస్కారాన్ని అందజేశారు. రక్తదానం ద్వారా ఒకరి ప్రాణాన్ని కాపాడే అవకాశం ఉంటుందని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. సేఫ్ బ్లడ్ ఫర్ అల్ అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా రక్తదానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శివకృష్ణ--న్యూ వెంకటేశ్వర మొబైల్స్, రాఘవ--రవిచంద్ర మొబైల్స్, భాస్కర్--భాస్కర్ మొబైల్స్, వెంకట్‌రెడ్డి--ఏ.జె. మొబైల్స్, ప్రసాద్--ప్రసాద్ మొబైల్ ఫిక్సర్, జొన్నాడ సతీష్, రాజేష్ బాంబే డైయింగ్ ,తదితరులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం' స్వర్ణోత్సవాలు రెడ్‌హిల్స్ రాష్ట్ర కార్యాలయంలో బ్రోచర్ ఆవిష్కరించిన నాయకులు

వార్త సంధ్య కూకట్పల్లి :



ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం (ఎ.ఐ.ఎ.వై.యస్) తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం రెడ్‌హిల్స్‌లోని రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 27వ తేదీన ఘనంగా నిర్వహించనున్న ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం 50 ఏళ్ల 'గోల్డెన్ జూబ్లీ' (స్వర్ణోత్సవ) కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను (బ్రోచర్‌ను) రాష్ట్ర నాయకులు ఆవిష్కరించారు. అనంతరం స్వర్ణోత్సవ వేడుకలను దిగ్విజయం చేసేందుకు చేపడుతున్న ఏర్పాట్లపై నాయకులు సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమ నిర్వహణకు సంబంధించి పలువురు నాయకులకు వివిధ బాధ్యతలను అప్పగించారు. అలాగే, సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, ఆ నివేదికలను వీలైనంత త్వరగా రాష్ట్ర కమిటీకి అందజేయాలని జిల్లా కమిటీలను ఆదేశించారు. నూతన కమిటీ ఎన్నిక, సీనియర్లకు సన్మానం. ఈ నెల 27న జరగబోయే ప్రధాన కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకోనున్నట్లు నాయకులు తెలిపారు. దీనితో పాటు గ్రేటర్ హైదరాబాద్ పరిధిని మూడు విభాగాలుగా (సైబరాబాద్, మేడ్చల్--మల్కాజిగిరి, హైదరాబాద్ కార్పొరేషన్) విభజించి, వాటికి నూతన అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శులను నియమించనున్నట్లు వెల్లడించారు. 1977లో సంస్థ స్థాపనలో కీలక పాత్ర పోషించి, సంఘ అభివృద్ధికై విశేష సేవలందించిన సీనియర్ నాయకులను ఈ వేడుకల్లో భాగంగా ఘనంగా సన్మానించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాతీయ కోఆర్డినేటర్ ఎస్. వరుణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్క నాగరాజు, నాయకులు దాసరి ప్రభు, దుప్పడ అప్పలరాజులతో పాటు గ్రేటర్ నాయకులు మంజుల, శాతిరి వినయ్ కుమార్, తల్లరి సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

ఎంపీ వద్దిరాజు-విజయలక్ష్మీ పుణ్య దంపతులు తమ కుటుంబంతో కలిసి గణనాథుడికి ప్రత్యేక పూజలు

హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య)సెప్టెంబర్ 20.



బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మీ పుణ్య దంపతులు తమ కుటుంబంతో కలిసి గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఎంపీ రవిచంద్ర నివాసం వద్ద కొన్నేళ్లుగా వద్దిరాజు రవిచంద్ర (వీఆర్సీ)యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలలో భాగంగా శనివారం రాత్రి ఎంపీ రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీ, కూతురు డాక్టర్ గంగుల గంగాభవాని,కుమారుడు-కోడలు నిఖిల్ చంద్ర-అనీల,వద్దిరాజు ప్రీతమ్,మనమళ్లు గంగుల సనవ్,గంగుల సౌరవ్ తదితరులతో కలిసి విఘ్నేశ్వరుడికి కొబ్బరికాయలు కొట్టి తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బొజ్జ గణపయ్యను దర్శించుకున్న ఢిల్లీకి చెందిన తన మిత్రుడు అభయ్ ప్రతాప్ సింగ్ ను ఎంపీ రవిచంద్ర శాలువాతో సత్కరించారు. ఎంపీ రవిచంద్ర సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్,ఆకుల రజిత్, రమేష్ హజారీ, శ్రీనివాస్ రెడ్డి,ఊసా రఘు,జెన్నాయికోడే జగన్మోహన్,బొమ్మరాతి వేణు,జెన్నాయికోడే శేఖర్ తదితరులు వినాయకుడిని దర్శించుకున్నారు. ఆ తర్వాత ఎంపీ వద్దిరాజు,ఆయన కుమారుడు నిఖిల్ చంద్రలు తమ బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులకు అన్నప్రసాద వితరణ గావించారు. ఎంపీ వద్దిరాజు,ఆయన కుటుంబ సభ్యుల సంపూర్ణ సహకారంతో వీఆర్సీ సభ్యులు గుగులోతు నవీన్, ఎం.కృష్ణ,చీకటి అశోక్,శాగంటి సురేష్,ముకుంద అనిల్, మహేందర్,మల్యాల శేఖర్,అనంతుల శ్రీను-జ్యోతి,దండు రాజు,ప్రశాంత్, సాత్విక్ తదితరులు గణేష్ నవరాత్రోత్సవాలను నిర్వహిస్తున్నారు.

వార్త సంధ్య
vaartha sandhya
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు
vaarthasadhya@gmail.com
epaper.vaarthasadhya.com

తేజస్ యుద్ధ విమానంలో ప్రయాణించిన జపాన్ ఎయిర్‌ఫోర్స్ చీఫ్..!



న్యూఢిల్లీ సెప్టెంబర్ 20 (వార్త సంధ్య):
భారత్ కు చెందిన తేలికపాటి యుద్ధవిమానం తేజస్ లో జపాన్ ఎయిర్ సెల్ఫ్ డిఫెన్స్ ఫోర్స్ అధిపతి జనరల్ టకెహిరో మొరిటా ప్రయాణించారు. ఆయనతోపాటు భారత వాయుసేన చీఫ్ అమర్ ప్రీత్ సింగ్ కూడా తేజస్‌లో ప్రయాణించారు. ఆదివారం ఉదయం భారత్-జపాన్ ద్వైపాక్షిక వాయుసేన సంయుక్త విన్యాసాలు వీర్ గార్డియన్-2026లో భాగంగా జోధ్‌పుర్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నుంచి వీటిని నిర్వహించారు.తొలుత వాయుసేన స్థావరానికి వచ్చిన వీరు తమకు కేటాయించిన తేజస్ విమానాల వద్దకు చేరుకొన్నారు. భారత పైలట్‌తో కలిసి జపాన్ వాయుసేన అధిపతి విమానం నడపగా.. ఐఏఎఫ్ చీఫ్ స్వయంగా మరో తేజస్ విమానాన్ని నడిపారు. ఈ విన్యాసాల్లో భారత్-జపాన్ యుద్ధ వ్యూహాలను కూడా పంచుకొన్నాయి. ఈ విన్యాసాల్లో భారత్ సుఖోయ్-30 ఎంకేఐ, రఫేల్ ఫైటర్‌జెట్, ఎల్‌సీఏ తేజస్ విమానాలు భారత్ నుంచి పాల్గొనగా.. జేఏఎస్‌డీఎఫ్ నుంచి ఎఫ్-2ఏ ఫైటర్ జెట్ పాల్గొన్నది.


ముఖాన్ని అద్దెకిచ్చి రూ. లక్షలు సంపాదిస్తున్నారు!

చైనాలో ఏఐ కంటెంట్ కోసం కిరాయికి ఇస్తున్న ప్రజలు
ప్రకటనలు, సీరియల్స్, గేమ్స్‌లో వినియోగిస్తున్న సంస్థలు



చైనా: సెప్టెంబర్ 20 (వార్త సంధ్య):
చైనాలో ప్రజలు తమ ముఖాలను ఏఐ కంటెంట్ కోసం అద్దెకిచ్చి డబ్బు సంపాదిస్తున్నారు. వారి ముఖాలను టీవీ సీరియల్స్, ప్రకటనలు, గేమ్స్ తదితరాల్లో ఉపయోగిస్తున్నారు. కొన్ని ప్లాట్‌ఫామ్‌లు ఒక వ్యక్తి ముఖాన్ని ఉపయోగించినందుకు రూ. 14 లక్షల వరకు చెల్లిస్తున్నాయి. ఒక ప్రకటన సంస్థ ఓ బ్యాంకు ఉద్యోగి ముఖాన్ని మూడు రోజుల్లో ఏడుసార్లు ఉపయోగించింది. అందుకు ప్రతిఫలంగా అతనికి సుమారు రూ. 36,000 చెల్లించింది.
ఒక వ్యక్తి తన ముఖాన్ని రొమాన్స్, కుటుంబ కథనాలకు సంబంధించిన కంటెంట్‌లో ఉపయోగించేందుకు రూ. 1,400 వసూలు చేస్తున్నాడు. ఓ చైనా ప్లాట్‌ఫామ్‌లో 370 మంది డిజిటల్ నటుల ప్రొఫైల్స్ ఉన్నాయి. సినిమాలు, మోడలింగ్, యానిమేషన్ గేమ్స్ కోసం వారి ముఖాలను ఎంపిక చేస్తున్నారు. తమ ముఖాన్ని భయానక లేదా లైంగిక కంటెంట్‌లో ఉపయోగించేందుకు వారు నిరాకరించవచ్చు. కంటెంట్‌లో ముఖాన్ని ఉపయోగించేందుకు ఇచ్చే అనుమతి, ఆ ముఖాన్ని ఏఐ శిక్షణ కోసం ఉపయోగించేందుకు ఇచ్చే అనుమతి ఒకటి కాదు. కొన్ని ఒప్పందాల్లో అంగీకరించిన కాలం పూర్తికాకముందే లైసెన్స్‌ను ఉపసంహరించుకుంటే సుమారు రూ. 7.2 లక్షల వరకు జరిమానా విధించే నిబంధనలు కూడా ఉన్నాయి.

సెల్ఫ్ ఫ్లయింగ్ విమానం వచ్చేస్తోంది!



వాషింగ్టన్ సెప్టెంబర్ 20 (వార్త సంధ్య):
సెల్ఫ్ డ్రైవింగ్ కార్ల తర్వాత త్వరలో సెల్ఫ్ ఫ్లయింగ్ విమానాలు అందుబాటులోకి రాబోతున్నాయి. అమెరికాలో తొలిసారిగా పైలట్ లేకుండా పూర్తిగా స్వయంగా దానికదే నడిచే వ్యవస్థ కలిగిన విమానం 3,199 మైళ్ల దూరాన్ని చుట్టేసింది. ఏరోస్పేస్ సంస్థ జాబీ ఏవియేషన్ నిర్వహించిన సింగిల్- ఇంజిన్ సెస్నా కారవాన్ విమానం రన్‌వేపై ట్యాక్సీయింగ్ నుంచి టేకాఫ్, ల్యాండింగ్, వరకూ అన్ని దశలను దానికదే పూర్తి చేసింది. ఈ విమానం సెప్టెంబర్ 7న కాలిఫోర్నియాలోని కాంకర్డ్‌లో ఉన్న జాబీ స్థావరం నుంచి బయలుదేరింది.ఒకే దశలో నాన్‌స్టాప్‌గా కాకుండా పలు ప్రాంతాల మీదుగా అనేక దశల్లో ప్రయాణించింది. ఈ ప్రయాణంలో పీనిక్స్ డీర్ వ్యాలీ వంటి అత్యంత రద్దీగా ఉండే జనరల్ ఏవియేషన్ విమానాశ్రయాల్లోనూ విమానం దానికదే మార్గాన్ని అనుసరించింది. తీవ్రమైన వాతావరణ పరిస్థితులు, ఉరుములతో కూడిన వర్షాలు ఎదురైన సమయంలోనూ విమానం రియల్ టైమ్‌లో మార్గాన్ని మార్చుకుంది.

హెచ్ఐవీ చికిత్సలో గోలీల కన్నా ఇంజెక్షన్లే బెటర్!



లండన్ సెప్టెంబర్ 20 (వార్త సంధ్య):
హెచ్ఐవీతో జీవిస్తున్న యువతలో రోజూ గోలీలు వేసుకోవడం కంటే ప్రతి ఎనిమిది వారాలకు ఒకసారి ఇచ్చే యాంటీరెట్రోవైరల్ థెరపీ(ఏఆర్‌టీ) ఇంజెక్షన్లు మెరుగైన ఫలితాలను ఇస్తున్నట్లు తాజా అధ్యయనంలో వెల్లడైంది. ఈ పరిశోధన వివరాలు ది లాన్సెట్ వైద్య జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. యూనివర్సిటీ కాలేజ్ లండన్(యూసీఎల్) పరిశోధకులు ఆఫ్రికాలో నిర్వహించిన క్లినికల్ ట్రయల్‌లో ఈ విషయాన్ని గుర్తించారు. రోజూ తీసుకునే మాత్రలతో పోలిస్తే ఇంజెక్షన్ల ద్వారా హెచ్ఐవీ వైరస్‌ను అణచివేయడం సమర్థవంతంగా ఉన్నట్లు తేలింది.

ఉత్తరప్రదేశ్‌లో 151 అంబేద్కర్ విగ్రహాలు ధ్వంసమయ్యాయి

లక్నో: సెప్టెంబర్ 20 (వార్త సంధ్య):
ఉత్తరప్రదేశ్‌లోని బీజేపీ పాలనలో 151 అంబేద్కర్ విగ్రహాలు ధ్వంసమయ్యాయని సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధినేత అఖిలేష్ యాదవ్ ఆరోపించారు. అయితే కేవలం 14 కేసుల్లో మాత్రమే అరెస్టులు జరిగాయని తెలిపారు. రాజ్యాంగాన్ని మార్చాలనే బీజేపీ ప్రయత్నంలో భాగంగానే ఉద్దేశపూర్వకంగా ఈ విధ్వంసకాండ జరిగిందని ఆయన విమర్శించారు. ఆదివారం లక్నోలోని పార్టీ కార్యాలయంలో అఖిలేష్ యాదవ్ మాట్లాడారు. ఉత్తరప్రదేశ్‌లోని 72 జిల్లాల్లో బాబాసాహెబ్ భీమ్‌రావ్ అంబేద్కర్ విగ్రహాలు 151 వరకు ధ్వంసమైనట్లు తెలిపారు. తమ పార్టీ గుర్తించిన సంఘటనలు, పోలీస్ కేసులు, ప్రభుత్వ సమాచారం ఆధారంగా ఈ లెక్క తేల్చినట్లు చెప్పారు.
'బాబాసాహెబ్ భీమ్‌రావ్ అంబేద్కర్ విగ్రహాలే అత్యధికంగా ధ్వంసమయ్యాయి. బీజేపీ ప్రభుత్వ హయాంలో 72 జిల్లాల్లో 151కు పైగా అంబేద్కర్ విగ్రహాలు ధ్వంసం చేయడం లేదా పాడుచేయడం జరిగాయి' అని ఆయన అన్నారు.కాగా, బీజేపీ అధికారంలో ఉన్న ఉత్తరప్రదేశ్‌లో అంబేద్కర్ విగ్రహాల ధ్వంసానికి సంబంధించిన విధ్వంసకాండ ఉద్దేశపూర్వకంగా జరిగిందని అఖిలేష్ యాదవ్



ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చాలనే బీజేపీ ప్రయత్నంతో దీనిని ముడిపెట్టారు. 'రాజ్యాంగాన్ని మార్చాలని వారు (బీజేపీ) భావించినప్పటికీ అందులో విఫలమయ్యారు. అందుకే ఈ చర్య ఉద్దేశపూర్వకంగా జరిగింది. బీజేపీ, ఆ భావజాలం కలిగిన వారు దాడి చేసినప్పుడు, వారు మొదటగా లక్ష్యంగా చేసుకునేది చేతిలో ఉండే రాజ్యాంగ ప్రతిని' అని విమర్శించారు. మరోవైపు ఉత్తరప్రదేశ్‌లో అంబేద్కర్ విగ్రహాల ధ్వంసానికి సంబంధించిన కేసుల వివరాలను సమాజ్‌వాదీ పార్టీ స్వయంగా సేకరించిందని అఖిలేష్ యాదవ్ తెలిపారు. 'మొత్తంగా మేం 151 కేసులను నమోదు చేయగలిగాం. సగటున లెక్కించి చూస్తే, బీజేపీ ప్రభుత్వ హయాంలో ఏటా 15కు పైగా అంబేద్కర్ విగ్రహాలు ధ్వంసమయ్యాయి. నమోదు కాని లేదా లెక్కలోకి రాని కేసులు కూడా ఉండవచ్చు' అని అన్నారు. అయితే ప్రభుత్వ గణాంకాలను ఉటంకిస్తూ కేవలం 14 కేసుల్లోనే అరెస్టులు జరిగాయని అఖిలేష్ యాదవ్ తెలిపారు. 45 కేసుల్లో గుర్తుతెలియని వ్యక్తులపై ఎఫ్ఐఆర్‌లు నమోదు కాగా, ఎనిమిది కేసుల్లో నిర్దిష్ట వ్యక్తుల పేర్లతో ఎఫ్ఐఆర్‌లు దాఖలైనట్లు చెప్పారు. 84 కేసుల్లో ఎటువంటి చర్యలూ తీసుకోలేదని అన్నారు. బీజేపీ ప్రభుత్వం అంబేద్కర్‌ను గానీ, ఆయన విగ్రహాలను గానీ, లేదా ఆయన అనుచరులను గానీ గౌరవించలేదని అఖిలేష్ యాదవ్ ఆరోపించారు. ఆ తర్వాత జిల్లాల వారీగా అంబేద్కర్ విగ్రహాలు ధ్వంసమైన గణాంకాలను ఆ పార్టీ ఎక్స్‌లో పోస్ట్ చేసింది.

మళ్లీ దాడులకు అమెరికా సిద్ధం?

ఇరాన్ సెంట్రల్ మిలిటరీ కమాండ్ ఆరోపణ

టెహ్రాన్ సెప్టెంబర్ 20 (వార్త సంధ్య):
ఇరాన్‌పై అమెరికా మరోసారి సైనిక చర్యలకు సిద్ధమవుతోందని తమకు సమాచారం అందిందని ఇరాన్ సెంట్రల్ మిలిటరీ కమాండ్ ఆదివారం వెల్లడించింది. కొన్ని ప్రాంతీయ దేశాల మద్దతుతో అమెరికా ఈ చర్యలకు సన్నాహాలు చేస్తోందని ఇరాన్ ప్రభుత్వ మీడియా పేర్కొంది. అమెరికా దాడులకు దిగితే ప్రాంతీయంగా ఉన్న అమెరికా స్థావరాలపై నిరంతరం దాడులు కొనసాగుతాయని ఇరాన్ సైనిక కమాండ్ హెచ్చరించింది.ఇరాన్‌లోని ఖాతమ్ అల్ అన్బియా ప్రధాన కార్యాలయం తన ప్రకటనలో అమెరికాతో కలసి వ్యవహరించే పశ్చిమాసియా దేశాలకూ హెచ్చరికలు జారీ చేసింది. అమెరికా స్థావరాల నుంచి ఇరాన్‌పై పెద్ద ఎత్తున దాడులు పునఃప్రారంభమైతే, వాటికి సహకరించే ప్రాంతీయ దేశాలను కూడా ఘర్షణలో భాగస్వాములుగా పరిగణిస్తామని తెలిపింది. ఇదిలా ఉండగా,




పశ్చిమాసియాలోని పలు దేశాల్లో ఉన్న అమెరికా రాయబార కార్యాలయాలు ఆదివారం ఉదయం తమ పౌరులకు భద్రతా హెచ్చరికలు జారీ చేశాయి. అనూహ్య పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉందని తెలిపాయి.
అమెరికాకు 7 షరతులు యుద్ధం ముగించేందుకు అమెరికాతో చర్చలు జరపడానికి సిద్ధమని ఇరాన్ వెల్లడించింది. అయితే చర్చల్లో పాల్గొనాలంటే ఏడు షరతులకు అమెరికా ఒప్పుకోవాలని తెలిపింది. ఈ మేరకు తమ షరతులను అమెరికాకు ఖతార్ చేరవేసిందని ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి మెహ్సెన్ రెజాయీ చెప్పారు. ఈ చర్చలపై అమెరికా అధ్యక్షుడి స్పందన కోసం ఎదురు చూస్తున్నామని తెలిపారు. ఒకవేళ అమెరికా తమ డిమాండ్లను తిరస్కరిస్తే మరింత దూకుడుగా నిర్ణయాత్మక యుద్ధానికి దిగుతామని వార్నింగ్ ఇచ్చారు.

అమెరికా ముందు కీలక షరతులు..
చర్చల్లో పాల్గొనాలంటే అన్ని విధాలుగా అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధాన్ని ముగించడం, విదేశాల్లో నిలిపివేసిన నిధులను విడుదల చేయడం ఇందులో కీలకంగా ఉన్నాయి. అలాగే అమెరికా సైనిక చర్యలను నిలిపివేయడం, ప్రాంతీయ స్థాయిలో కాల్పుల విరమణకు హామీలు, ఇరాన్‌పై ఉన్న ఆంక్షలు ఎత్తేసి ఆర్థిక ఒత్తిడికి పరిష్కారం చూపడం, భవిష్యత్ చర్చలకు సంబంధించిన భద్రతా, రాజకీయ హామీలు ఇందులో ఉన్నట్లు తెలుస్తున్నది. అలాగే అమెరికా తమ నౌకా దిగ్బంధనాన్ని ఎత్తేయాలనే ప్రధాన డిమాండ్ ఇందులో ఉన్నట్లు తెలుస్తున్నది.

8 గంటలు ఆలస్యమైన రైలు..

ప్రయాణికునికి 35 వేలు పరిహారం
రైల్వేకు జార్ఖండ్ వినియోగదారుల కమిషన్ ఆదేశం



రాంచీ: సెప్టెంబర్ 20 (వార్త సంధ్య):
రైలు 8 గంటలకుపైగా ఆలస్యంగా నడవడంతో ప్రయాణికునికి శారీరక, మానసిక, ఆర్థిక ఇబ్బందులు కలిగాయని పేర్కొంటూ, రూ.35 వేల పరిహారం చెల్లించాలని దక్షిణ తూర్పు రైల్వేను జార్ఖండ్‌లోని వినియోగదారుల కమిషన్ ఆదేశించింది. ఇందులో రూ. 30 వేల పరిహారం, రూ. 5 వేల న్యాయపరమైన ఖర్చులు ఉన్నాయి. 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' కథనం ప్రకారం సెరైకెల్లా జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ఈ మేరకు తీర్పునిచ్చింది.2024 సెప్టెంబర్‌లో టాటానగర్ నుంచి సంబల్‌పూర్ వెళ్లేందుకు ప్రయాణికుడు ఇస్పాత్ ఎక్స్‌ప్రెస్‌లో రెండు స్లీపర్ క్లాస్ టికెట్లు బుక్ చేసుకున్నారు. ఈ రైలు టాటానగర్ నుంచి ఉదయం 10:18 గంటలకు బయలుదేరి, మధ్యాహ్నం 3:50 గంటలకు సంబల్‌పూర్ చేరుకోవాల్సి ఉంది. అయితే రైలు నిర్దిష్ట సమయానికన్నా 8 గంటల 48 నిమిషాల ఆలస్యంగా గమ్యానికి చేరింది. దీంతో ప్రయాణికుడు తాను శారీరక, మానసిక, ఆర్థిక సమస్యలను ఎదుర్కొన్నానని పేర్కొంటూ, ఇందుకు పరిహారంగా రూ. 4.5 లక్షల మొత్తాన్ని రైల్వేశాఖ చెల్లించాలని కోరుతూ, వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించాడు. తొలుత రైల్వేశాఖ వినియోగదారుని వాదనను తోసిపుచ్చింది. అయితే వినియోగదారుల ఫోరం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ కేసును పరిష్కరించింది.

ఇమ్రాన్‌ఖాన్ సోదరి అలీమా ఖాన్ అరెస్ట్..

న్యూఢిల్లీ సెప్టెంబర్ 20 (వార్త సంధ్య):
పాకిస్తాన్‌లో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ సోదరి అలీమా ఖాన్‌ను లాహోర్ పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం ఆమెను లాహోర్‌లోని కోట్ లఖ్‌పత్ జైలుకు తరలించారు. లాహోర్‌లోని తన నివాసం నుంచి అలీమా ఖాన్‌ను స్థానిక పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. ఆమె కారును, డ్రైవర్‌ను మజాంగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అలీమా ఖాన్‌ను సెక్షన్ 3, ఎంపీఓ (మెయింటెనెన్స్ ఆఫ్ పబ్లిక్ ఆర్డర్) కింద పోలీసులు అరెస్టు చేశారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్నవారిని ముందస్తుగా ఈ చట్టం కింద అరెస్టు చేస్తారు. అయితే, ఆమెను అరెస్టు చేయడానికి గల అసలైన కారణాలు మాత్రం ఇంకా వెల్లడికాలేదు. అలీమా ఖాన్ సోదరుడు ఇమ్రాన్ ఖాన్ ప్రస్తుతం పాక్‌లోని రావల్పిండి జైలులో ఉన్న సంగతి తెలిసిందే. పాకిస్తాన్ క్రికెట్ మాజీ కెప్టెన్, పాక్ మాజీ ప్రధాని అయిన ఇమ్రాన్ ఖాన్‌ను 2022 నుంచి జైలులో ఉంచారు. ఆయనకు జైలులో సరైన చికిత్స కూడా అందడం లేదనే ఆరోపణలున్నాయి. ఇటీవల కోర్టు ఆర్డర్ రావడంతో ఇమ్రాన్ ఖాన్‌ను జైలు అధికారులు ఒక రోజు మాత్రమే ఆస్పత్రికి తరలించారు. ఈ సమయంలో ఇమ్రాన్ ఖాన్‌ను అలీమా ఖాన్ కలిశారు. ఇది జరిగిన కొద్ది రోజులకే అలీమా ఖాన్‌ను పాక్ పోలీసులు అరెస్టు చేయడం విశేషం. మరోవైపు ఇమ్రాన్ ఖాన్‌కు రావల్పిండిలోని అడియాలా జైలులో వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలుస్తోంది. పాకిస్తాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (పిమ్స్)కు చెందిన వైద్య బృందం ఈ పరీక్షలు ఇటీవల నిర్వహించినట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన ఆరోగ్య స్థితికి సంబంధించిన సమాచారం తెలియాల్సి ఉంది.



బ్రిడ్జిపై నుంచి పడ్డ కారు.. ముగ్గురు మృతి

ముంబై సెప్టెంబర్ 20 (వార్త సంధ్య):
ముంబైలోని కోస్టల్ రోడ్డు ప్రాంతంలో ఆదివారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఓ బీఎండబ్ల్యూ కారు అతివేగంతో వచ్చి బ్రిడ్జి గోడను ఢీకొని.. ఆ తర్వాత బ్రిడ్జిపై నుంచి కింద పడిపోయింది. ఈ ప్రమాదంలో షనాయ్ గజ్జల్ (21), ధైర్య దర్శన్ సేథ్ (17), ఆదిత్య జకాస్నియా (19) అక్కడికక్కడే మృతి చెందారు. ఆదిత్య కల్పేశ్వర్ ఓస్వాల్ (23) తీవ్ర గాయాలతో ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. మెరైన్ డ్రైవ్ నుంచి హాజిఅలీ వైపు వీరు అతివేగంతో వెళ్తుండగా కారు డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ప్రమాదం జరిగినట్టు పోలీసులు అంచనా వేస్తున్నారు.



వార్త సంధ్య
vaartha sandhya
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు
vaarthasadhya@gmail.com
epaper.vaarthasadhya.com

బిజినెస్

ముడిచమురు మంట.. భారత్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయా?



మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు ప్రపంచ ఇంధన మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా హర్మూజ్ జలసంధి ప్రాంతంలో చమురు రవాణాకు అంతరాయం ఏర్పడటంతో ముడిచమురు సరఫరాపై ఆందోళనలు పెరిగాయి. దీంతో అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలపై ఒత్తిడి పెరుగుతోంది. అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్ సహా పలు దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు ఇప్పటికే పెరిగినట్లు సమాచారం. ఈ పరిణామాల ప్రభావం భారత్‌పైనా పడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు గణనీయంగా పెరిగితే దేశీయంగా ఇంధన ధరలపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంటుంది. భారత్ తన ముడిచమురు అవసరాల్లో గణనీయమైన భాగాన్ని దిగుమతుల ద్వారా తీర్చుకుంటున్న నేపథ్యంలో అంతర్జాతీయ ధరల మార్పులు దేశీయ ఇంధన రంగంపై ప్రభావం చూపుతాయి. ముడిచమురు ధరలు పెరిగితే పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు రవాణా వ్యయాలు కూడా పెరిగే అవకాశం ఉంది. ఇంధన ధరలు పెరగడం వల్ల సరుకు రవాణా ఖర్చులు అధికమై, కూరగాయలు, ఆహార పదార్థాలు, ఇతర నిత్యావసర వస్తువుల ధరలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. దీంతో ఇప్పటికే ఖర్చుల భారంతో ఇబ్బందులు పడుతున్న సామాన్యులపై అదనపు భారం పడే అవకాశముంది. అయితే అంతర్జాతీయ ముడిచమురు ధరల పెరుగుదల ఎంతకాలం కొనసాగుతుంది, హర్మూజ్ జలసంధి వద్ద పరిస్థితులు ఎప్పుడు సాధారణ స్థితికి వస్తాయి, ప్రపంచ మార్కెట్‌లో చమురు సరఫరా ఏ మేరకు కొనసాగుతుంది వంటి అంశాలపై భారత్‌లో ఇంధన ధరల భవిష్యత్ పరిణామాలు ఆధారపడి ఉంటాయి. పరిస్థితులు తీవ్రతరం అయితే ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలపై మరింత ఒత్తిడి ఏర్పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

బియ్యం ధరలకు రెక్కలు..
మూడు నెలల్లో భారీ పెరుగుదల

తెలుగు రాష్ట్రాల్లో బియ్యం ధరలు భారీగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా నంద్యాల, కర్నూలు ప్రాంతాల్లో ప్రసిద్ధి చెందిన సోనా రకాల బియ్యం ధరలు గత మూడు నెలల్లో గణనీయంగా పెరిగాయి. దీంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు భారం పడుతోంది. మార్కెట్‌లో వరి ధాన్యం సరఫరా తగ్గడం, బియ్యానికి డిమాండ్ పెరగడం వంటి కారణాలతో ధరలు వరుసగా పైకి కదులుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. 50 కేజీల నంద్యాల సోనా బస్తా ధర మూడు నెలల క్రితం రూ. 2,600గా ఉండగా.. ప్రస్తుతం రూ. 3,800కు చేరింది. అంటే ఒక్క బస్తాపై ఏకంగా రూ. 1,200 వరకు పెరిగింది. అదే విధంగా కర్నూలు సోనా బియ్యం ధర కూడా భారీగా పెరిగింది. మూడు నెలల క్రితం 50 కేజీల బస్తా రూ. 2,400 ఉండగా.. ప్రస్తుతం రూ. 3,500కు చేరింది. ఈ రకంలోనూ బస్తాపై రూ. 1,100 వరకు ధర పెరిగింది. ఇక ఇటీవల ధరల పెరుగుదల మరింత వేగం పుంజుకుంది. గత పది రోజుల్లోనే బియ్యం బస్తాపై సుమారు రూ. 500 వరకు ధర పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు. తక్కువ వ్యవధిలోనే ఇంత భారీగా ధరలు పెరగడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే నిత్యావసర



వస్తువుల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో బియ్యం ధరలు కూడా పెరగడం కుటుంబాల నెలవారీ ఖర్చులపై ప్రభావం చూపుతోంది. వరి సాగుపై వాతావరణ పరిస్థితుల ప్రభావం కూడా బియ్యం ధరల పెరుగుదలకు కారణమవుతోందని వ్యాపారులు పేర్కొంటున్నారు. ఎల్‌నీనో ప్రభావంతో వర్షపాతం తగ్గడం, దాని ప్రభావంతో వరి సాగు తగ్గడం వల్ల మార్కెట్‌కు వచ్చే ధాన్యం పరిమాణం తగ్గిందని చెబుతున్నారు. సరఫరాతో పోలిస్తే బియ్యానికి డిమాండ్ ఎక్కువగా ఉండటంతో ధరలు పెరుగుతున్నాయని వివరిస్తున్నారు. మరోవైపు మార్కెట్‌లో బియ్యానికి డిమాండ్ కొనసాగుతోంది. నాణ్యమైన సోనా రకాల బియ్యానికి వినియోగదారుల నుంచి ఎక్కువగా డిమాండ్ ఉండటంతో వాటి ధరలు ఇతర రకాలతో పోలిస్తే వేగంగా పెరుగుతున్నట్లు వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. ధాన్యం కొనుగోలు ధరలు పెరగడం, రవాణా, మిల్లింగ్ తదితర ఖర్చులు కూడా తుది ధరపై ప్రభావం చూపుతున్నాయని పేర్కొంటున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో నెలకొన్న పరిస్థితులను పరిశీలిస్తే బియ్యం ధరలు తక్షణంగా తగ్గే అవకాశాలు కనిపించడం లేదని వ్యాపారులు అంటున్నారు. వర్షపాతం, వరి సాగు, ధాన్యం దిగుబడి, మార్కెట్‌కు వచ్చే సరఫరా వంటి అంశాలపై రానున్న రోజుల్లో ధరల తీరు ఆధారపడి ఉంటుందని చెబుతున్నారు. సరఫరా పెరగకపోతే, డిమాండ్ ఇదే స్థాయిలో కొనసాగితే బియ్యం ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. బియ్యం ధరల పెరుగుదలతో వినియోగదారులు కూడా ఆచితూచి కొనుగోళ్లు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా నంద్యాల, కర్నూలు సోనా వంటి ఎక్కువగా వినియోగించే రకాల ధరలు పెరగడంతో నెలవారీ బియ్యం కొనుగోలు ఖర్చు గణనీయంగా పెరుగుతోంది. రానున్న రోజుల్లో మార్కెట్‌లో సరఫరా పరిస్థితి ఎలా ఉంటుందో, వర్షాలు ఏ మేరకు కురుస్తాయో బియ్యం ధరలపై కీలక ప్రభావం చూపనుంది.

జియో నుంచి రూ.51కే 5జీ ప్లాన్.. 3జీబీ అదనపు డేటా

ప్రీపెయిడ్ వినియోగదారుల కోసం రిలయన్స్ జియో తక్కువ ధరకే 5జీ డేటా ప్రయోజనాన్ని అందించే రూ.51 యాడ్‌ఆన్ ప్లాన్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఇప్పటికే రోజుకు 1.5జీబీ డేటా ప్రయోజనం ఉన్న ప్రీపెయిడ్ ప్లాన్‌ను ఉపయోగిస్తున్న వారికి ఈ యాడ్‌ఆన్ ద్వారా అపరిమిత 5జీ డేటాను పొందే అవకాశం ఉంటుంది. రూ.51 ప్లాన్‌తో వినియోగదారులకు 3జీబీ అదనపు డేటా లభిస్తుంది. అయితే ఈ ప్లాన్‌ను విడిగా రీఛార్జ్ చేసుకుని 5జీ సేవలను పొందడం సాధ్యం కాదు. ఇప్పటికే రోజుకు 1.5జీబీ డేటా అందించే, కనీసం 30 రోజుల వ్యాలిడిటీ ఉన్న జియో ప్రీపెయిడ్ ప్లాన్ యాక్టివ్‌గా ఉండాలి. అలాంటి వినియోగదారులు రూ.51



యాడ్‌ఆన్‌ను రీఛార్జ్ చేసుకుంటే అపరిమిత 5జీ డేటా ప్రయోజనం పొందవచ్చు. ఈ యాడ్‌ఆన్ ప్లాన్ వ్యాలిడిటీ కూడా వినియోగదారుడి ప్రస్తుత ప్రీపెయిడ్ ప్లాన్ వ్యాలిడిటీకి అనుగుణంగా ఉంటుంది. అంటే ప్రధాన ప్లాన్ గడువు ముగిసే వరకు ఈ అదనపు ప్రయోజనం అందుబాటులో ఉంటుంది. అయితే అపరిమిత 5జీ ప్రయోజనం పొందాలంటే వినియోగదారుడి ప్రాంతంలో జియో 5జీ సేవలు అందుబాటులో ఉండటంతో పాటు 5జీ కి అనుకూలమైన ఫోన్ ఉండాలి. తక్కువ ధరకే అదనపు డేటా అవసరమయ్యే వినియోగదారులకు ఈ రూ. 51 యాడ్‌ఆన్ ఉపయోగకరంగా ఉండనుంది. ముఖ్యంగా 5జీ నెట్‌వర్క్ అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో ఎక్కువ డేటాను వినియోగించే వారికి ఇది ప్రయోజనం కల్పించనుంది.

స్పోర్ట్స్

షఫాలి శతకమోత..
బంగ్లాపై భారీ విజయంతో ఫైనల్లో భారత్..!

ఆసియా క్రీడలు-2026 మహిళల క్రికెట్‌లో భారత జట్టు అదరగొట్టింది. ఆదివారం జరిగిన రెండో సెమీఫైనల్లో బంగ్లాదేశ్‌పై 114 పరుగుల భారీ తేడాతో విజయం సాధించి ఫైనల్లోకి దూసుకెళ్లింది. భారత ఓపెనర్ షఫాలీ వర్మ విధ్వంసకర శతకంతో చెలరేగగా.. భారత బౌలర్లు ప్రత్యర్థిని తక్కువ స్కోరుకే కట్టడి చేశారు. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 195 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన బంగ్లాదేశ్ 15.4 ఓవర్లలో 81 పరుగులకే ఆలౌటైంది.

షఫాలీ సునామీ.. 49 బంతుల్లో శతకం

భారత విజయంలో షఫాలీ వర్మ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. కేవలం 49 బంతుల్లోనే 100 పరుగులతో అజేయంగా నిలిచిన ఆమె.. 3 ఫోర్లు, 9 సిక్సర్లతో బంగ్లాదేశ్ బౌలర్లపై విరుచుకుపడింది. చివరి బంతికి సిక్సర్ బాది శతకం పూర్తి చేసింది. ఇది షఫాలీకి టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో తొలి శతకం. ఆసియా క్రీడల క్రికెట్ చరిత్రలో శతకం సాధించిన తొలి క్రికెటర్‌గా కూడా ఆమె రికార్డు సృష్టించింది.

మంధాన, హర్మన్‌ప్రీత్ కీలక భాగస్వామ్యాలు

షఫాలీకి ఓపెనర్ స్మృతి మంధాన మంచి సహకారం అందించింది. మంధాన 19 బంతుల్లో 37 పరుగులు చేసింది. వీరిద్దరూ తొలి వికెట్‌కు 72 పరుగులు జోడించి భారత్‌కు శుభారంభం అందించారు.



అనంతరం కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 33 బంతుల్లో 40 పరుగులు చేసి షఫాలీతో కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపింది. చివర్లో షఫాలీ వేగం పెంచడంతో భారత్ 195 పరుగుల భారీ స్కోరు సాధించింది.

బంగ్లా బ్యాటర్లకు భారత బౌలర్ల దెబ్బ

196 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ ఏ దశలోనూ పోటీనివ్వలేకపోయింది. భారత బౌలర్లు వరుస విరామాల్లో వికెట్లు తీస్తూ ప్రత్యర్థి బ్యాటింగ్ ఆర్డర్‌ను కుప్పకూల్చారు. నందిని శర్మ, దీప్తి శర్మ చెరో మూడు వికెట్లు పడగొట్టారు. దీంతో బంగ్లాదేశ్ 15.4 ఓవర్లలో 81 పరుగులకే ఆలౌటైంది. భారత్ 114 పరుగుల భారీ విజయాన్ని నమోదు చేసింది.


శ్రీలంకతో పసిడి పోరు

ఈ విజయంతో భారత్ వరుసగా రెండోసారి ఆసియా క్రీడల మహిళల క్రికెట్ ఫైనల్‌కు చేరింది. తొలి సెమీఫైనల్లో శ్రీలంక విజయం సాధించడంతో తుది పోరులో భారత్, శ్రీలంక తలపడనున్నాయి. సెప్టెంబర్ 22న జరగనున్న ఫైనల్లో విజేతకు స్వర్ణ పతకం దక్కనుంది.

అబ్బాయిల జైత్రయాత్ర.. అమ్మాయిలకు బ్రేక్

సమర్‌కండ్

చెస్ ఒలింపియాడ్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న భారత్ ఐదో రౌండ్‌లోనూ అదే జోరు కొనసాగించింది. ఓపెన్ కేటగిరీలో భారత్ 3-1తో హాలండ్‌పై గెలిచి వరుసగా ఐదో విజయాన్ని నమోదుచేసింది. ప్రజ్ఞానంద.. అనీష్ గిరిని ఓడించగా జోర్డెన్ వాన్ ఫారీస్ట్‌తో మ్యాచ్‌ను అర్జున్ డ్రా చేసుకున్నాడు. నిహాల్ సైతం వాన్ విలీతో పాయింట్‌ను పంచుకోగా గుకేశ్.. ఎర్విన్‌ను ఓడించాడు. కానీ మహిళల విభాగంలో భారత్‌కు 1.5-2.5తో పోలండ్ షాకిచ్చింది. హంపి, దివ్య, వంతిక మ్యాచ్‌లు డ్రా గా తేలగా వైశాలి ఓటమిపాలైంది.



స్మృతి మంధాన సంచలనం!

టీ20 క్రికెట్ చరిత్రలో అత్యధిక పరుగులు..



భారత మహిళల క్రికెట్ జట్టు స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన టీ20 క్రికెట్‌లో అరుదైన ప్రపంచ రికార్డు సృష్టించింది. పురుషులు, మహిళల అంతర్జాతీయ టీ20 క్రికెట్‌ను కలిపి అత్యధిక పరుగులు సాధించిన బ్యాటర్‌గా మంధాన నిలిచింది. ఆసియా క్రీడల్లో భాగంగా బంగ్లాదేశ్‌తో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో ఈ ఘనతను అందుకుంది. ఈ మ్యాచ్‌లో మంధాన 19 బంతుల్లో 37 పరుగులతో మెరుపు ఇన్నింగ్స్ ఆడింది. ఈ క్రమంలో న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ సూజీ బేట్స్ పేరిట ఉన్న రికార్డును అధిగమించింది. మ్యాచ్‌కు ముందు మంధాన 170 ఇన్నింగ్స్‌ల్లో 4,751 పరుగులతో రెండో స్థానంలో ఉంది. ప్రపంచ రికార్డును బద్దలు కొట్టేందుకు ఆమెకు మరో 8 పరుగులు మాత్రమే అవసరమయ్యాయి. ఇన్నింగ్స్ ఆరంభంలోనే రెండు ఫోర్లు, రెండు సింగిల్స్ సాధించి ఆ మార్కును అందుకుంది. ఈ రికార్డుతో మంధాన 171 ఇన్నింగ్స్‌ల్లో 4,788 పరుగులతో టీ20 క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా అగ్రస్థానానికి చేరింది. ఇప్పటివరకు ఈ రికార్డు సూజీ బేట్స్ పేరిట ఉండేది. ఆమె 4,758 పరుగులతో రెండో స్థానానికి పరిమితమైంది. పురుషుల టీ20 క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన పాకిస్థాన్ ఆటగాడు బాబర్ ఆజం 4,596 పరుగులతో మూడో స్థానంలో ఉన్నాడు. ఇంగ్లండ్ ఆటగాడు జోస్ బట్లర్ 4,292 పరుగులతో నాలుగో స్థానంలో, భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 4,287 పరుగులతో ఐదో స్థానంలో కొనసాగుతున్నారు. ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మంధానకు ఈ రికార్డు మరో మైలురాయిగా నిలిచింది. పురుషుల క్రికెట్‌లోని అగ్రశ్రేణి ఆటగాళ్లను వెనక్కి నెట్టి టీ20ల్లో అత్యధిక పరుగుల జాబితాలో అగ్రస్థానానికి చేరుకోవడం విశేషం. ఇక బంగ్లాదేశ్‌తో జరిగిన సెమీఫైనల్‌లో టాస్ గెలిచిన భారత్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. మంధానతో పాటు షఫాలీ వర్మ కూడా ధాటిగా ఆడటంతో భారత జట్టుకు మంచి ఆరంభం లభించింది. షఫాలీ వర్మ అజేయ శతకంతో చెలరేగడంతో భారత్ భారీ స్కోరు సాధించింది. అనంతరం భారత బౌలర్లు బంగ్లాదేశ్ బ్యాటర్లను కట్టడి చేసి భారత్‌కు ఘన విజయం అందించారు. 2023 హాంగ్‌జౌ ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకం సాధించిన భారత మహిళల జట్టు.. ఈసారి కూడా టైటిల్‌ను నిలబెట్టుకోవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. అంతకుముందు క్వార్టర్‌ఫైనల్లో ఆతిథ్య జపాన్‌ను ఓడించి సెమీఫైనల్‌కు చేరిన భారత్.. బంగ్లాదేశ్‌పై విజయంతో ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. మంధాన రికార్డు ఈ విజయానికి మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది.

వార్త సంధ్య
vaartha sandhya
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు
vaarthasadhya@gmail.com
epaper.vaarthasadhya.com

అడవి నేపథ్యంలో వైల్డ్ యాక్షన్‌తో సత్యదేవ్.. ‘సమవర్తి’ టీజర్ రిలీజ్



వర్సటైల్ ట్యాలెంటెడ్ హీరో సత్యదేవ్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న లేటెస్ట్ ఎకోలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ ‘సమవర్తి’. అజయ్ నాగ్ వి. దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమాకు సంబంధించి మేకర్స్ తాజాగా అధికారిక టీజర్‌ను లాంచ్ చేశారు. విభిన్నమైన కథాంశంతో వస్తున్న ఈ టీజర్ ప్రస్తుతం సినీ వర్గాల్లో మరియు ప్రేక్షకులలో తీవ్ర చర్చనీయాంశమైంది.ప్రకృతికి, మానవులకు మధ్య నడిచే సంఘర్షణ, అడవుల అక్రమ నరికివేత, గిరిజనుల జీవన విధానం వంటి సరికొత్త పాయింట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. టీజర్ ఆరంభంలో వచ్చే వైవిధ్యమైన వాయిస్ ఓవర్ కథపై ఆసక్తిని కలిగిస్తుంది. ఇక ఈ చిత్రంలో ‘మహాదేవ్’ అనే వైల్డ్ అండ్ రగ్డ్ పాత్రలో సత్యదేవ్ కనిపించనున్నారు. ఆయన గెటప్, తెలంగాణ యాసలో చెప్పే పవర్‌ఫుల్ డైలాగులు, ముఖ్యంగా టీజర్ ముగింపులో వచ్చే “ఈసారి మిస్ అవ్వదు” అనే డైలాగ్ సినిమాపై హైప్‌ను తారాస్థాయికి చేర్చాయి. అడవులు, ప్రత్యేకమైన లొకేషన్లలో అత్యంత సహజసిద్ధంగా తెరకెక్కించిన విజువల్స్ ఈ సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. చివరిలో చూపించిన పులి ఎంట్రీ సీన్ మరింత ఉత్కంఠను రేకెత్తిస్తోంది. ఇందులో దిలీష్ పోతన్, రాజీవ్ కనకాల, గానవి లక్ష్మణ్, రవీంద్ర విజయ్, మోహన్ భగత్ వంటి ప్రముఖ తారాగణం నటిస్తోంది. సింజిత్ యర్రమిల్లి సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని రుద్ర పిక్చర్స్ మరియు పంచభూత ప్రొడక్షన్స్ సంస్థలు అత్యున్నత నిర్మాణ విలువలతో భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్-ఇండియా స్థాయిలో ఈ చిత్రం విడుదల కానుంది.

సమంత స్థానంలో?



సినిమాల్లో కథానాయికల మార్పు సాధారణమే. అయితే ఓ అంతర్జాతీయ ప్రాజెక్ట్‌లో ఓ నాయిక స్థానాన్ని మరొకరు భర్తీ చేయడం మాత్రం చాలా అరుదు. ఇప్పుడు అలాంటి మార్పే ‘చెన్నై స్టోరీ’ విషయంలో జరిగినట్లు తెలుస్తున్నది. ఈ ఇంటర్నేషనల్ ప్రాజెక్ట్‌లో తొలుత సమంతను కథానాయికగా ఎంపిక చేశారు. ప్రస్తుతం ఆమె ప్రెగ్నెన్సీ కారణంగా సినిమాలకు విరామం తీసుకుంటున్న విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో సమంత స్థానంలో శ్రుతిహాసన్‌ను కథానాయికగా ఎంపిక చేశారని వార్తలు వినిపిస్తున్నాయి. బాఫ్టా అవార్డు విజేత, డౌన్‌టౌన్ అబ్బే వంటి సినిమాలతో అంతర్జాతీయ గుర్తింపు తెచ్చుకున్న ఫిలిప్‌జాన్ దర్శకత్వంలో ‘చెన్నై స్టోరీ’ తెరకెక్కుతున్నది. టిమెరి ఎన్ మురారి రచించిన ‘ది అరెంజ్‌మెంట్స్ ఆఫ్ లవ్’ నవల ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. చెన్నై, ఇంగ్లాడ్‌లోని వేల్స్ నేపథ్యంలో సాగే ఈ కథలో కథానాయిక ప్రైవేట్ డిటెక్టివ్ పాత్రలో కనిపించనుంది. అయితే ఈ సినిమా నుంచి సమంత తప్పుకున్న విషయాన్ని అధికారికంగా ధృవీకరించలేదు. అంతర్జాతీయ నటీనటులతో ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు.

అక్టోబర్‌లో వస్తున్న ‘కల్ట్’



విశ్వక్‌సేన్ నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ ‘కల్ట్’ చిత్రాన్ని అక్టోబర్ 30న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. సందీప్ కాకర్ల నిర్మాత. నిజ జీవిత సంఘటనల స్ఫూర్తితో స్లాషర్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలు సినిమాపై ఆసక్తిని పెంచాయి. శనివారం రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా కొత్త గ్లింప్స్‌ను విడుదల చేశారు.ఇందులో హీరో విశ్వక్‌సేన్ ఇంటెన్స్ లుక్స్‌తో నెగెటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్‌లో కనిపించారు. ఎడ్జ్ ఆఫ్ ది సీట్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని, ప్రేక్షకులకు సరికొత్త అనుభూతినందిస్తుందని మేకర్స్ తెలిపారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్, జపనీస్, స్పానిష్ భాషల్లో విడుదలకానున్న ఈ చిత్రానికి తరుణ్ భాస్కర్ సంభాషణలు అందిస్తుండగా, రవిబస్రూర్ సంగీతాన్ని సమకూర్చుతున్నారు.

‘కదిరి కాళిదాస్’.. ‘కాకా’ నుంచి మెగాస్టార్ క్రేజీ అప్‌డేట్!




మెగాస్టార్ చిరంజీవి , మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘కాకా’. ‘వాల్తేరు వీరయ్య’ వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. తాజాగా ఈ చిత్రంలో తన పాత్రకు సంబంధించి లీక్స్ ఇచ్చాడు చిరంజీవి. ఇటీవల జరిగిన ఓ సినిమా వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మెగాస్టార్ చిరంజీవి, స్టేజ్ పై సరదాగా మాట్లాడుతూ తన పాత్రకు సంబంధించి కొన్ని ఆసక్తికర హింట్స్ ఇచ్చారు. ఈ చిత్రంలో ఆయన ‘కదిరి కాళిదాస్’ అలియాస్ ‘సత్యం’ అనే విభిన్నమైన షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. పైకి సాధారణ ప్రజలకోసం ఓ ఆక్వా ఫ్యాక్టరీలో సూపర్‌వైజర్‌గా పనిచేసే సాధారణ వ్యక్తిలా సత్యం కనిపిస్తారని, కానీ తెరవెనుక అండర్‌వాల్డ్‌ను శాసించే శక్తిగా ‘కదిరి కాళిదాస్’ రూపంలో ఆయన అసలు నిజస్వరూపం బట్టబయలవుతుందని సమాచారం.

ఈ చిత్రంలో తండ్రీకూతుళ్ల మధ్య వచ్చే బలమైన భావోద్వేగాలు కథకు ప్రధాన ఆత్మగా నిలవనున్నాయి. మలయాళీ నటి అనస్వర రాజన్ చిరంజీవి కూతురు ‘అమ్ములు’ పాత్రలో నటిస్తుండగా, ఆమె మెడిసిన్ చదివే విద్యార్థినిగా కనిపించనుంది. వీరిద్దరి మధ్య నడిచే ఎమోషనల్ బాండింగ్ ప్రేక్షకులను కంటతడి పెట్టించడంతో పాటు సినిమాకే హైలైట్‌గా మారుతుందని చిత్ర యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అన్ని హంగులు పూర్తి చేసుకుని ఈ పవర్ ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను 2027 సంక్రాంతి కానుకగా జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయడానికి మేకర్స్ పక్కా ప్రణాళికతో సన్నాహాలు చేస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ కూడా రానుండటంతో మెగా అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

అందానికి అమ్మమ్మ చిట్కా



‘ఛలో’ సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టిన కన్నడ కస్తూరి రష్మిక మందన్న. ఈ ముద్దుగుమ్మ హీరో విజయ్ దేవరకొండను పెండ్లి చేసుకొని తెలంగాణ కోడలైంది. పుష్ప లాంటి బ్లాక్‌బస్టర్‌లో నటించిన రష్మిక తన భర్త విజయ్‌తో కలిసి ‘రణబాలి’లో జతకట్టింది. ముచ్చటగా మూడోసారి దేవరకొండతో నటిస్తున్నా.. పెండ్లి తర్వాత ఈ జంట కలిసి చేస్తున్న మొదటి చిత్రం ఇదే కావడం విశేషం. ఈ సందర్భంగా ఈ బ్యూటీ పంచుకున్న కార్‌వాన్ కబుర్లివి..ఇటీవల షూటింగ్‌లో గాయపడటంతో ఇంటికే పరిమితమయ్యాను. ఇన్నిరోజులు ఇంట్లో ఉండటం నా కెరీర్‌లోనే మొదటిసారి అనుకుంటా. షూటింగ్‌ల వల్ల నిత్యం ఒక చోటు నుంచి మరో చోటుకు వెళ్లే నాకు ఇదో కొత్త అనుభవం. పెండ్లయిన తర్వాత కూడా విజయ్, నేను మూడు నెలలపాటు ఒకరినొకరం చూసుకోలేదు. పెండ్లి తర్వాత ఇంట్లోవాళ్లతో గడిపే అవకాశం లభించినందుకు ఒకింత సంతోషంగా ఉంది .రణబాలితో పాటు ‘మైసా’లో లీడ్ రోల్ చేస్తున్నాను. ఇందులో గోండు తెగకు చెందిన వారియర్‌లా కనిపిస్తాను. ఈ పాత్ర కోసం శారీరకంగా, మానసికంగా ఎంతో కఠిన శిక్షణ తీసుకున్నాను. ఇందులో నీటి అడుగున శ్వాస బిగబట్టి చేసే యాక్షన్ సీన్ చేశాను. ఆసియాలోనే ఈ తరహా సీన్ చేసిన తొలి ఫీమేల్ యాక్టర్ నేనే అనుకుంటా. దేవరకొండ కుటుంబంలో భాగమైనందుకు ఆనందంగా ఉంది. మా అత్త స్వీట్‌గా, పసిపాపలాగా అమాయకంగా ఉంటుందని నేను ముద్దుగా ఆమెను ‘పాపా’ అని పిలుస్తాను. విజయ్‌కు సీరియస్ డ్రామాలు, షోలంటే ఇష్టం. నాకేమో కొరియన్ డ్రామాలు అంటే పిచ్చి. ఇప్పుడు ఆయనకు కూడా కే-డ్రామాలు అలవాటు చేశాను. నా దృష్టిలో సక్సెస్ అంటే పర్‌ఫెక్ట్ ఇమేజ్ కాదు. ఎంత ఎదుగుతున్నా సరే మనం మనలా ఉంటూ ప్రేక్షకులతో నిజాయతీగా ఉండటమే. అలాంటి నిజాయతీని ఎప్పటికైనా ప్రేక్షకులు గుర్తిస్తారు. బిజీ షెడ్యూల్లో కాస్త తీరిక దొరికినప్పుడు స్కిన్, హెయిర్ కేర్ గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాను. గోరు వెచ్చని కొబ్బరి నూనెను ముఖానికి, తలకు పట్టించి చక్కగా మర్దనా చేసుకుంటా. ఏ మాయిశ్చరైజర్, హెయిర్ కండీషనర్ అవసరం లేదు. వీలు దొరికినప్పుడల్లా నేను ఇదే చేస్తా. ఇది మా అమ్మమ్మ, అమ్మ చెప్పిన చిట్కా.



హనుమాన్ అంశ్’ దర్శకుడి కొత్త సినిమా

ఇటీవల విడుదలైన ఆధ్యాత్మిక చిత్రం ‘హనుమాన్ అంశ్’తో దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించారు దర్శకుడు విశాల్ చతుర్వేది. నీమ్ కరోలి బాబా జీవితం ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రం 300కోట్లకు పైగా వసూళ్లతో భారతీయ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్నది.ఈ నేపథ్యంలో దర్శకుడు విశాల్ చతుర్వేది కొత్త చిత్రాన్ని ప్రకటించారు.. మహాకవి గోస్వామి తులసీదాస్ జీవిత కథతో ఆయన ఈ చిత్రాన్ని రూపొందించబోతున్నారు. దీనికి ‘రాంబోలా- ది ఇమ్మోర్టల్ స్టోరీ ఆఫ్ గోస్వామి తులసీదాస్’ అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. తులసీదాస్ జీవిత ప్రయాణం, సాహిత్య సేవ, సమాజంపై ఆయన ప్రభావం వంటి అంశాలను చర్చిస్తూ ఈ సినిమాను తెరకెక్కించబోతున్నారు

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.